స్వీట్స్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాదు - గురువారం - 5-6-1986 - సంపుటం: 73 - సంచిక: 63 - పుటలు: 8 - వెల: 70 పైసలు - ★ HYDERABAD EDITION

ఆంధ్రసచిత్ర వారపత్రిక
పాఠకులకు
సూపర్ హీరోయిన్
విజయశాంతి
సమాధానాలు

హర్యానాముఖ్యమంత్రి భజన్‌లాల్ రాజీనామా: బన్సీలాల్ ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 4:

హర్యానా ముఖ్య మంత్రిగా శ్రీ భజన్‌లాల్ స్థానే శ్రీ బన్సీలాల్ ఇవాళ సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఏ.ఐ.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ నావల్ కిశోర్ శర్మ ప్రకటించారు.

హర్యానా కాంగ్రెసు శాసన సభా పక్షం సమావేశంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ భజన్‌లాల్ సి.ఎల్.పి. నాయకత్వానికి శ్రీ బన్సీలాల్ పేరును ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆయన్ను ఎన్నుకుంది.

అంతకు ముందు పార్టి పరిశీలకులు శ్రీయుతులు ఎస్.డి. తివారీ, నావల్ కిశోర్ శర్మ, సీతారామ్ కేసరి కొత్తనాయకుని ఎన్నిక విషయమై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

శ్రీ భజన్ లాల్ రాజీనామాను గవర్నరు ఆమోదించారు. శ్రీ బన్సీలాల్ యింత వరకు కేంద్రంలో రవాణాశాఖ మంత్రిగా వున్నారు. ఈ పరిణామాలు నేడు నాటకీయంగా, శీఘ్రగతిని జరిగాయి.

పంజాబ్‌తో పూర్వగాల పద్దుబాట్ల విషయంలో హర్యానా ప్రయోజనాలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తాను సూచనను ఎదుర్కోవలసివుందని హర్యానా నూతన నాయకుడు శ్రీ బన్సీలాల్ ప్రకటించాడు.

కాంగ్రెసు (ఐ) శాసన సభా పక్ష సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి తనపై వుంచిన బాధ్యతను నెరవేరుస్తానని. శ్రీ భజన్ లాల్‌తో సహకరించి పనిచేస్తానని ఆయన చెప్పాడు.

శ్రీ భజన్‌లాల్ స్థానే కొత్తనాయకుని ఎన్నుకోవడానికి మధ్యాహ్నమే సమావేశం జరిగింది కాని, శాసన పక్షాల్లో సర్దుబాటు సాధించడానికి సమావేశం వాయిదా వేయడమైనది. శ్రీ భజన్ లాల్ సమావేశంలో ప్రసంగించిన అనంతరం ఈ తుర్య తీసుకున్నారు.

శ్రీ శాసన పక్షాలందరి అభిప్రాయం తెలుసుకున్న తర్వాతనే సమావేశం జరుపుతున్నట్లు శ్రీ నావల్ కిశోర్ శర్మ చెప్పారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్ [illegible] తెలుపు, అయినను [illegible] లో చేస్తుకోలేకపోవటం [illegible] తీసుకున్నారు.

[illegible] రాజీనామా తీసివేయడం [illegible] తర్వాత తీసుకోవలసిన చర్యలు [illegible] ఆలోచించి తగిన నిర్ణయం తీసుకుంటారని శ్రీ నావల్ కిశోర్ శర్మ ప్రకటించారు.

శ్రీ భజన్‌లాల్

కాంగ్రెసు (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌ధన్ ప్రకటించారు. శ్రీ భజన్‌లాల్ తమ రాజీనామా చేయడానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధి అనుమతినిచ్చినట్లు ఆయన చెప్పాడు.

పంజాబ్ ఒప్పందం సజావుగా అమలు చేయడానికి వీలుగా శ్రీ భజన్‌లాల్‌ను పదవి నుంచి తప్పించినట్లు చెప్పుకున్నారు. ఒప్పందంలోని కొన్ని అంశాలు అయనకు నచ్చలేదు. హర్యానాకు అదనపు నీరు కేటాయించడానికి నిరాకరించడం పంజాబ్‌కు తండీపుర్ అప్పగించడాన్ని శ్రీ భజన్‌లాల్ గట్టిగా వ్యతిరేకించారు.

పంజాబ్, హర్యానాల మధ్య రాజధాని నగరం ఇచ్చేటి పంచాయితీ సమస్యను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన పెంకటరామయ్య కమిషన్ ముందు హర్యానా తరఫున వివరించినప్పుడు అబోహర్, ఫజిల్కా తమకు దక్కాలని కోరడం తప్ప తండీపుర్ బదులు ఫలానా ప్రాంతాలు ఇవ్వాలని నిర్దిష్టంగా డిమాండ్ చేయలేదు. ఇందువల్ల హర్యానాకు ఏదైనా న్యాయం చేకూర్చుదామని కమిషన్ అనుకున్నా వీలుకాని పరిస్థితి ఏర్పడింది.

వెంకట్రామయ్య కమిషన్ తన నివేదిక (పదవీ కాలం) మే 31తో ముగియవలసి వుంది. కేంద్ర నాయకులు అరోజు సమావేశమై పరిస్థితి గమనించి ఈలోపల పొడిగించడానికి నిర్ణయించారు.

పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణ్ దత్ తివారి, కాంగ్రెస్ (ఐ) మరో ప్రధాన కార్యదర్శి శ్రీ నావల్ కిశోర్ శర్మ, కోశాధికారి శ్రీ సీతారామ్ కేసరిని హర్యానా శాసనసభ పక్ష సమావేశానికి పార్టీ పరిశీలకులుగా నియమించారు.

పంజాబ్ ఒప్పంద క్రింద మూడాగాల జలాలకు సరగవలసిన తీరుతెన్నుల జటిలతను పరిష్కరించడానికి నేడు పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రుల సమావేశం జరగవలసి వుంది.

హోం మంత్రి శ్రీ బూటాసింగ్ ఈ సమావేశం ఏర్పాటుచేశారు. ఉదయం 11 గంటల వరకు శ్రీ భజన్‌లాల్ రాలేదు. శ్రీ భజన్‌లాల్ రాజీనామా చేసినట్లు ఒక గంట తర్వాత ఎ.ఐ.సి.సి. (ఐ) కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

అలాగే పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ యస్. యస్. బర్నాలా మాత్రం సమావేశానికి హాజరై, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి గురించి తర్జన భర్జన జరిపారు.

శ్రీ భజన్‌లాల్ వారమని కోసం అన్వేషణ ఆదివారంనాడే మొదలయింది. కేంద్రనాయకత్వం విస్తృత తర్జనలో శ్రీ బన్సీలాల్ హర్యానాకు ప్రస్తుత క్లిష్ట తరుణంలో నాయకత్వం వహించగలరని అభిప్రాయపడ్డారు. ఆయన అధునిక హర్యానాకర్తగా పేరుపొందారుకూడాను. హర్యానాలో పై సంవత్సరం ఎన్నికలు కూడా జరుగనున్నాయి.

శ్రీ బన్సీలాల్ పదేళ్ళ తరువాత తిరిగి హర్యానా ముఖ్యమంత్రి పదవి చేపడుతున్నారు. 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత కేంద్రంలో ఆయన రక్షణ మంత్రిగా చేరారు.

శ్రీ బన్సీలాల్

లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నిక తనస్థానాలు తగ్గించేదికాదని శ్రీ బన్సీలాల్ అన్నారు. ఈ ఎన్నికపట్ల తాను సంతోషంగా వున్నట్లు ఆయన చెప్పారు.

తన మంత్రివర్గ సభ్యుల పేర్లను ఆయన త్వరలో చేస్తున్నట్లు తెలిపింది. శ్రీ భజన్‌లాల్ రెండంచెల మంత్రివర్గంలో 11మంది కేబినెట్, 10మంది సహాయ మంత్రులు, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి, ఇద్దరు పార్లమెంటు కార్యదర్శులు వుండేవారు.

మాజీ ఎం.ఎల్.సి సినీ నిర్మాత దుర్మరణం

రాజమండ్రి, జూన్ 4

శాసనమండలి మాజీ సభ్యుడు శ్రీ ముక్కాల రాయుడు, సినీ నిర్మాత శ్రీ పరిమళరావు బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో స్థానిక పీవర్స్ కాలనీలో కారులో ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో వారిద్దరు దుర్మరణం చెందారు.

అదేకారులో ప్రయాణిస్తున్న మాజీ మంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ డి. రవీంద్ర కుమారు కూడా కారులో ఉన్నారు. అయితే వారికి గాయాలు ఏవీ తగలలేదు.

శ్రీ ముక్కాల రాయుడు అక్కడికక్కడే మరణించాడు. శ్రీ పరిమళ రావును ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలోనే మరణించాడు.

లారీ క్లీనరుకు స్వల్పంగా గాయాలు తగిలాయి డ్రైవరు పరారీలో వున్నాడని పోలీసులు తెల్పారు.

ఇదిలా వుండగా వీరు నడుగుట విజయవాడ శాసన సభ్యుడు శ్రీ వంగవీటి మోహనరంగారావుపై కాంగ్రెసువాదు తీసుకొన్న చర్యను ఉపసంహరించుకోమని బుధవారం కోస్తాజిల్లాల నెమకవడిన తరగతుల కాంగ్రెస్ పదవ్ను ప్రారంభించడానికి వచ్చిన కేంద్రమంత్రి శ్రీ పి. శివశంకర్‌ను కోరగా. మంత్రి ఈ విషయంపై ద్వారవూడి విమానాశ్రయం వద్ద చర్చించవచ్చునని చెప్పగా వాడు ద్వారవూడికి వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలియవచ్చింది.

అంతకు ముందు శ్రీ రంగారావు పత్రికా సమావేశం ఉపసంహరించుకొనని తక్కలో వాడు కాంగ్రెసుకు రాజీనామా చేస్తానని కూడా అన్నట్లు తెలిసింది. (పి)

కేరళలో ఇద్దరు కొత్త మంత్రులు

త్రివేంద్రం, జూన్ 4:

కేరళ మంత్రివర్గం నుండి హోం మంత్రి శ్రీ వయలార్ రవి. వీటిపాడుదల మంత్రి శ్రీ గంగాధరన్ రాజీనామాచేసిన స్థానాలలో కేరళ పి.సి.సి. (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ తచ్చడి ప్రభాకరన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రమేష్ చెన్నిదం గురువారంనాడు పదవీ స్వీకారం చేస్తారు.

సింగరేణి మైనర్స్ సమ్మె విరమణ

హైదరాబాద్, జూన్ 4:

సింగరేణి మైనర్స్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం గురువారంనుండి ప్రారంభించిన దలచిన సమ్మెను విరమించింది.

కొత్తగూడెంలో ప్రాంతీయ కార్మిక కమిషనర్‌తో జరిగిన త్రైపాక్షిక చర్చలో వారి డిమాండ్లు కొన్ని ఆమోదం పొందడంతో సమ్మె విరమించారు. పరిష్కారం కాని డిమాండ్ల విషయంలో యీ నెల 7న తిరిగి చర్చిస్తారు.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 4

గరిష్టఉష్ణోగ్రత 100.4 డిగ్రీలు
కనిష్టఉష్ణోగ్రత 73.4 డిగ్రీలు
గాలిలో తేమ 34 శాతం

రతంటే పొలంలో వున్న వాడు కాదు. పొలం వున్న వాడు.

యువశక్తికి ఉద్యోగాలు: రాష్ట్రపతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 4:

దేశ భవిష్యత్తుకు పట్టుగొమ్మలైన యువకుల శక్తియుక్తులు వృథాకాకుండా వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్రపతి శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

నిరుద్యోగాన్ని నిర్మూలించడంతరవరకు వారిలోని అశాంతి దూరంకాదని ఎల్.బి. స్టేడియంలో జాతీయ యువజన జానపద కళల ఉత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన అన్నారు.

వివిధరాష్ట్రాల యువకులను ఒకే వేదిక మీదకు తెచ్చి వారిలోని కళలను ప్రదర్శించేందుకు ఏర్పాటుచేసిన ఈ ఉత్సవాన్ని రాష్ట్రపతి ఎంతగానో ప్రశంసించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇటువంటి ఉత్సవం ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారని ఇందుకోసం కృషి చేసినందుకు కేంద్ర మానవవనరుల శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావును ఆయన అభినందించారు.

మతోన్మాదధోరణులనుంచిమత్తుపడుతుండు వారినుంచి యువతరాన్ని వదలాలి కర్తవ్యమనంగురించి, మాత్రమే ఆలోచిస్తూవారు దేశభక్తిని అలవరచుకోవాలని రాష్ట్రపతి ఉద్బోధించారు. ఈనాటి యువకులుఎంతో అదృష్టవంతులని, దేశం జాతిసత్వంలో మగ్గినవీకటి రోజుల గురించివారికి తెలియదని ఆయన అన్నారు. అనాటి కఠోర అనుభవాలను వారికి వివరించి వారిలో దేశభక్తిని పెంపొందించేందుకు కర్తవ్యం తీసుకోవాలని ఆయన సూచించారు.

ఇటువంటి ఉత్సవాలు గ్రామీణ యువకులు వారి సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిబింబించడానికి తోడ్పడుతాయని ఇటువంటి అవకాశాలను మరింతగా కల్పించి జాతి అభివృద్ధికి వారు తోడ్పడేందుకు కృషిచేయాలని చెప్పారు.

అనుకరణను వంతరించుకొంటున్నప్పటికీ, దేశ సాంస్కృతిక కళారూపాలు చెక్కుచెదరకుండా ఉండేందుకు ఒక ఉద్యమాన్ని ప్రారంభించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధి అని ఆయన అన్నారు.

దేశంలో వివిధ మతాలు వాటిలో వివిధ శాఖలున్నాయని అంటూ ఈ మతాలు బోధించే సారాన్ని ఉమ్మడిగా అధ్యయనం చేసే అవకాశం కల్పించడం వల్ల వివిధ వర్గాల వర్గాల మధ్య సామరస్య అవగాహన పెంపొందించగలదని శ్రీ జైల్ సింగ్ చెప్పారు.

విశాలమైన భారతదేశం కొనసాగుతూ గురించి కేవలం పుస్తకాల్ద్వారా మాత్రమే చెప్పడం సాధ్యంకాదని అందువల్ల యువకులకు విద్యార్థులకు దేశమంతా తిరిగిచూసి అవగాహన ఏర్పరచుకొనేందుకు భారతదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

దేశంలో నిరక్షరాస్యతను సత్వరమే నిర్మూలించవలసిన అవసరాన్ని ఉంచిన ఇందుకోసం ప్రతిఒక్కరూ మరొకరికి బోధించే కార్యక్రమం తీసుకొంటే మూడేళ్ళలో నిరక్షరాస్యత దూరం కాగలదని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రసంగిస్తూ జాతీయ యువజన ఉత్సవాలకొచ్చిన యువకులను చూస్తుంటే యువ భారతం కనిపిస్తున్నదని అన్నారు. దేశ ఉమ్మడి సంస్కృతిని అవగాహన చేసుకోడానికి ఇటువంటి వేదికలు యువకులకు తోడ్పడతాయని తద్వారా జాతీయ సమైక్యతకు దోహదం కలుగుతుందని చెప్పారు.

విద్యా వంతులైన యువకులందరికి ప్రభుత్వమే ఉపాధి కల్పించాలనడం సాధ్యంకాదని వారికి కనీస ఉపాధివృత్తులలో శిక్షణనిచ్చే అవకాశం కల్పించే విషయం ఆలోచించాలని ఆయన అన్నారు.

గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి మాట్లాడుతూ సాంస్కృతిక చైతన్యం రేకెత్తించడంలో ఈ ఉత్సవం ఎంతో తోడ్పడగలదని అన్నారు.

కేంద్ర మానవవనరుల శాఖమంత్రి శ్రీ పి.వి నరసింహారావు మొదట స్వాగతం చెప్పుతూ ఇటువంటి ఉత్సవం ఏర్పాటు చేయడం దేశంలో ఇదే మొదటిసారి అని తెలిపారు.

కేంద్ర మానవవనరులశాఖ సహాయ మంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా ప్రసంగిస్తూ అంతర్జాతీయ యువజన సంవత్సరం కార్యక్రమంలో భాగంగా ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మకం పన్ను మినహాయింపు

హైదరాబాద్, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపన్ను చట్టం 1957 నవదినుండి 17 వ్యవసాయ పరికరాలపై అమ్మకంపన్ను చెల్లింపును మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీచేసింది.

బీహారు, చప్రా, గయా ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన మహిషాసుర సంహారం.

స్వర్ణాలయంలో అల్లర్లు: మళ్లీ భద్రతాదళాల ప్రవేశం

అమృతసర్, జూన్ 4

భద్రతాదళాలు నేటి పొయ్యంత్రం [illegible] గంటలకు మళ్లీ స్వర్ణదేవాలయంలో ప్రవేశించాయి.

దండమీ తక్సల్. సిక్కు విద్యార్థి సమాఖ్యలకు చెందిన గుంపులు శిరోమణి అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి కిరణ్ జిత్ సింగ్ చౌహాన్ ఇంటిపై దాడి చేసిన తరువాత భద్రతా దళాలు ఆలయంలోకి ప్రవేశించాయి.

ముందుకు త్రోసుకు వచ్చిన గుంపులు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని వెనక్కు నెట్టివేశాయి.

దండమీ తక్సల్, సమాఖ్యలకు చెందిన వారు ఇనప రాడ్లతో, కత్తులతో దాడి జరిపారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది ప్రాణ రక్షణార్థం గుడి రామదాస్‌పరాయ్ గెస్టుహౌస్ వివాస్ గదులలోనికి పోయి తలుపులు గడియలు పెట్టుకున్నారు. అక్కడా దుండగులు తలుపులు బద్దలు కొట్టి లోపలివారిని కొట్టారు.

అమృతసర్ డి.సి.పి. శ్రీ రమేష్ ఇందర్ సింగ్, జలంధర్ డి. ఐ. జి. ల నాయకత్వంలో భద్రతాదళాలు స్వర్ణాలయంలో ప్రవేశించి 25 మందిని కర్ఫ్యం దిందరు. మిగిలిన వారు తప్పించుకున్నారు. ఈ సందర్భంగా అనేకమంది భద్రతా దళసభ్యులు గాయపడ్డారు.

మొత్తం 177 మందిని విచారించారు. తేలిన తక్సల్, సమాఖ్య నాయకుల మంజీసాహెబ్ వద్ద ఉద్రేకపూరిత ప్రసంగాలు చేశారు. తరువాత అకాలీదళ్ అసమ్మతివాద నాయకులు ప్రసంగించారు.

తరువాత జిల్లాలోని వలహసపూర్ వద్ద పంజాబ్ రెవెన్యూశాఖ సహాయమంత్రి శ్రీ యుధవీర్ సింగ్ లాల్‌పురిని అకాలీ అసమ్మతివాదుల మద్దతుదారులుగెంటి పేశారు. ఆయన కారుపై రాళ్ళుదుప్పి జాతీయ పతాకాన్ని తొలగించారు. పోలీసులు అయనను కాపాడవలసివచ్చింది.

మరొక సంఘటనలో పోలీసుకాల్పుల వలన ముగ్గురు మరణించారు.

ఈ సమావేశంలో అయిదుగు సిక్కు ప్రధాన మతగ్రంథాలపై కూడా ఆవిష్కారం ప్రకటించారు.

ఉపసంహరణ

స్వర్ణాలయంలో ప్రవేశించిన భద్రతా దళాలను, పోలీసులను బుధవారం రాత్రి 8.45 గంటలకు ఉపసంహరించారు.

బర్నాలా "తొలగింపు"

స్వర్ణాలయ సమాదాయంలోని మంజీ సాహెబ్ వద్ద జరిగిన సమావేశంలో అకాలీదళ్ అసమ్మతివాదులు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాపై "అవిశ్వాసం" ప్రకటించి ఆయనను పదవినుండి "తొలగించారు." వారు ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరించారు.

దండమీతక్సల్ సిక్కువిద్యార్థి సమాఖ్య నాయకులతో బాటు సీనియర్ అకాలీ అసమ్మతివాదులు శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ శ్రీ జి.ఎస్.తోహ్రా శ్రీ సుఖ్‌జీందర్‌సింగ్ ప్రసంగించారు.

స్వర్ణాలయంపై సైనికచర్య ద్వితీయ సంస్మరణ సందర్భంగా తక్సల్ సమాఖ్య "హుల్లుమారావారం" నిర్వహించి 'షహీదీ సమాగమ్' ఏర్పాటు చేసింది. ఆ సభలో పాల్గొన్నారు.

రాష్ట్రపతి వచ్చారన్నమాటేకాని జనమే లేరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4:

జాతీయ యువజన జానపద ఉత్సవాల్లో పాల్గొనటానికి దేశం నలమూలల నుంచి నిరరి వచ్చిన యువజన జానపద కళాకారుల ప్రదర్శన ఆహూతుల మనసుల్ని ఆలరించ చేసినప్పటికి రాష్ట్రప్రభుత్వం ఎలాటి ప్రచారం ఇవ్వనికారణంగా లాల్ బహదూర్ స్టేడియంలో ప్రారంభ సమావేశం పూర్తిగా నిండుకారిపోయింది, రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ ప్రారంభించిన ఈ సభలో గ్యాలరీ లన్నిటా వరకు భాగీగా వుండి పోసిపోయాయి.

పోసి పొయిన గ్యాలరీలపైపు వేలెత్తి చూపుతూ కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా పరోక్షంగా ఈ విషయం ప్రస్తావించి తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ॥దేశంలో మొట్టమొదటి సారిగా జాతీయ జానపద ఉత్సవాలను నిర్వహిస్తున్నప్పుడు ఈ గ్యాలరీలన్నీ యువతీ యువకులతో నిండిపోతాయనే భావించాం అయితే హైదరాబాదు యువతీయువకులు హెచ్చు సంఖ్యలో ఈ ఉత్సవానికి హాజరు కాకపోవటం బాధాకరమైన విషయం, ఇవాళ కాకపోయినా రేపట్నుంచయినా అధిక సంఖ్యలో హాజరయి యువ కళాకారులకు ప్రోత్సాహమిస్తారని ఆశిస్తాను॥ అని శ్రీమతి మార్గరెట్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

నిజమే మరి. ప్రతిపక్షకాలికి నివారి లంగా అధ్వర్యుయిడ్ మెంట్లు ఇచ్చి అధిక ప్రచారాన్ని కల్పించే రాష్ట్ర ప్రభుత్వం ఇంతపెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన ఈ ఉత్సవానికి కనీస ప్రచారం ఇవ్వకపోవటం గమనార్హం. ఈ విషయం పట్ల ఆహూతుల నుంచి వివరీపమైన విమర్శలు వచ్చాయి.

భారత రాష్ట్రపతి వచ్చారన్న ఆర్భాటం మాత్రమే పోలీసు అధికారుల్లో కనిపించింది గానీ ఆ ప్రాంతంలో ఉత్సవాల హడావుడి, ఎక్కడా సవ్యంగా లేవని కూడా విమర్శలు వినవచ్చాయి.

ఇది ఇలావుండగా అరుణాచల్ ప్రదేశ్ అండమాన్ నికోబార్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, కర్నాటక, మహారాష్ట్ర, మణిపూర్, పంజాబ్ చండీపుర్, దిల్లీ, రాజస్థాన్ సిక్కిం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 2500మంది జానపద కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొనటానికి వచ్చారు. ఈ కళాకారుల్లో 20నుంచి 30శాతం వరకు షెడ్యూల్డు కులాలు 60 శాతం వరకు షెడ్యూల్డు తెగలు తక్కినవారు విద్యార్థులు వున్నారు. విదారకరమైన విషయమేమిటంటే కొన్ని జానపదకళలను మాత్రం అయా జానపదులుప్రదర్శించలేదు. ఆ కళలను అభ్యసించిన "నవనాగరీకులు" నదర్శన ఇవ్వటంవల్ల కాస్త పేలగం కనిపించింది.

అండమాన్ నికోబార్‌లోని నికోబారీ తెగవారు సంప్రదాయపరమయిన దుస్తులు ధరించి మార్చ్‌పాస్ట్ ప్రారంభించారు. ఎడపురం గురవికలు తెల్లదీరలు ధరించిన మహిళలు ఢోలు వాయిద్యానికి అనుగుణంగా వేసుకుంటూ పూపుతూ ముందుకు సాగారు. వాళ్ళు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు. తండీపుడ్, పంజాబ్ కళాకారులు దాంగుడా గిద్దా నృత్యాలను ప్రదర్శించారు, ఇదే సందర్భంలో నాగాలాండ్ ప్రేమిగిస్తూ ప్రదర్శించిన దాణాకర్రల నాటితో పట్టుకొని పట్టీలు కొట్టారు. ఇదేవిధంగా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ సంప్రదాయ నృత్యం చేస్తూ మార్చ్‌లో పాల్గొన్నారు.

మనరాష్ట్రానికి చెందిన బోనాలు, చెక్కభజన లంబాడా, గిరవయ్యలు, కోలాటం, ఘుసాడీ, గరగలు, దవ్వులు, దిసా, బతకమ్మ కళాకారులు కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

బతకమ్మను ప్రదర్శించిన కళాకారిణుల ప్రదర్శనచాలా అసహజంగా, కృత్రిమంగావుంది.

"ఎన్టీరామారావుస్వామీజీ"

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రిని "శ్రీ ఎన్.టి రామారావు స్వామీజీ" అని సంబోధించారు.

అంతకుముందు వ్యాఖ్యాత జీడిగుంట రామచంద్రమూర్తి రాష్ట్రపతి ప్రసంగం కాకముందే "రాష్ట్రయువజన సర్వీసుల మంత్రి శ్రీ అయ్యన్నపాత్రుడు ఇప్పుడు వందన సమర్పణ చేస్తారని" ప్రకటించారు. అయితే కొన్ని నెలల్లోనే తప్పును సరిదిద్దుకొని రాష్ట్రపతి ప్రసంగిస్తారని ఆయన ప్రకటించారు.

గంగపై మద్రాసు చర్చలు విఫలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4:

తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి తమిళనాడు వాటా కింద ఇవ్వవలసిన జలాలగురించి చర్చించడానికి ఈనెల 2వ తేదీన ఆంధ్ర తమిళనాడు అధికారులమధ్య మద్రాస్‌లో జరిగిన సమావేశం విఫలమయినట్లు తెలుస్తున్నది.

దక్షిణఇవ్వవలసిన అవసరాన్నిగుర్తించినప్పటికి ఇస్తామనే ఖచ్చితమైన హామీ ఇవ్వడానికి తమిళనాడు అధికారులు వెనుకంజ వేసినట్లు తెలిసింది. ఇందుకు కారణం తమిళనాడులో రాజకీయంగా నెలకొన్న అస్థిరతే కారణమని అంటున్నారు.

శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఆరోగ్యం దృష్ట్యా తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో అధికారులు అచ్చితమైన నిర్ణయాలు చేయలేక పోతున్నారని తెలుస్తున్నది.

సమస్యను పరిష్కరించడానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సమావేశం జరగాలని తమిళనాడు అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ సమావేశం ఏర్పాటుకు చొరవ తీసుకోవడానికి రెండు రాష్ట్రాల వారు ముందుకురాని యెడల పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.

తమిళనాడు అనుసరిస్తున్న వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తిని ప్రకటిస్తున్నట్లు చెబుతున్నారు. తమిళనాడు వైఖరి ఇలాగే కొనసాగితే తెలుగు గంగ ప్రాజెక్టు పరిధి మందిగా మద్రాసుకు నీటి సరఫరా అనే అంశాన్ని తొలగించి రాష్ట్రానికి పరిమితం చేసినా ఆశ్చర్యపోవలసిన పనిలేదని అధికార వర్గాల వారు తెలిపారు.

ఒప్పందం ప్రకారం తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో తమిళనాడు మూడేళ్ళలో 160 కోట్ల రూపాయలు ఇవ్వవలసివుండగా గడువు తీరిపోయినప్పటికి ఇప్పటివరకు 47 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చింది. మద్రాస్‌లో జరిగిన చర్చల్లో రాష్ట్రం తరపున అధికారుల బృందానికి నాయకత్వం వహించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీ టి.ఎల్. శంకర్, ఇరిగేషన్‌శాఖ కార్యదర్శి శ్రీ టి. ఆర్. ప్రసాద్. నీటిపారుదల ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి శ్రీ జె. రత్నాకరం, తెలుగుగంగ ప్రధాన ఇంజనీరు శ్రీ కృష్ణస్వామి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం-5ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 10-00 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే అన్ని కాలం యొక్క చెక్‌పోస్టు భవన సముదాయ నిర్మాణ నిమిత్తం అవసరమై ఉంది. భూసేకరణ చట్టంలో 3, 7 విభాగాల క్రింద కలెక్టరు, కర్తవ్యాలను నిర్వర్తించేందుకు సబ్ కలెక్టర్, బోధన్‌ను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసిందిగా ఆదేశింపడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా వ్రాతపడుతున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు (1) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రకటించిన తేది నుండి 15రోజులు మగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లాను సబ్ కలెక్టరు, బోధన్ కార్యాలయములో ఉండడమైనది. దానిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నిజామాబాదు మండలము : బోధన్ గ్రామము : సాలూరా

సర్వే నెం.	పట్టా రకం	పట్టాదారు/ అనుభవదారు	విస్తీర్ణము ఎ. గుం.
1	2	3	4
2173/2	పట్టా	గంగూబాయి, w. పడగయప్ప	0-06ఎకరాలు
2174/2	"	బుడ్డె బోయెట్టి, s. రాజన్న	3-31 "
2175/2	"	దర్శె సాయమ్మ, w. దర్శయ్య	3-11 "
2176/2	"	వంగేటు బోసాని, w. సాయన్న	2-16 "
2177/2	"	వంగేటు సాయన్న, s. బోజన్న	0-6 "
			10-00

(సం) ప్రభుత్వ కార్యదర్శి, నిజామాబాదు.

తెలుగు సమాచారం CIPR No.1795/Ad-I/C2/86

పి. పి. డబ్ల్యు. డి. హైదరాబాదు

టెండరు నోటీసు

ఈ క్రింద చూపిన పనులు చేయుటకై పి.పి.డబ్ల్యు.డి.కు చెందిన అంగీకరించిన ఖరీదు మరియు అర్హులైన ఎంజిఎస్/రాష్ట్ర పేడబ్ల్యుడి మరియు రైల్వేల కాంట్రాక్టర్ల నుండి భారత రాష్ట్రపతి తరపున అజమాయిషీ చేయునట్లు 12-6-86 నాడు మ. 3 గం. లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్-నెం. III పిపిడబ్ల్యుడి, సుల్తాన్‌బజార్ హైదరాబాద్ వారిచే కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఖరీదు రూ	అంచనా మొత్తము రూ	దరఖాస్తు మొత్తము రూ	అనుమతించిన కాలము
1)	కోఠాపుల్ కిమీ.పోస్టర్ పనులకు నగర్ (కరీంనగర్ జిల్లా) గద్విచాల్, హైదరాబాద్ పి. పి. డబ్ల్యు.డి. స్టోర్సు పనిమంటు రవాణా చేయుట.	100 మంది పట్టగల	1,17,442 + ఎస్.టి.	2811	3 నెలలు

టెండర్లు అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడును. దరఖాస్తు ఫారమును, రిజిస్ట్రేషన్ అప్ ఇండియా/స్టేట్‌బాంక్ అప్ ఇండియాచే జారీ అయిన మీదట పొందిన తరువాతనే లేదా రిజర్వ్ బాంక్ అప్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఏదేని షెడ్యూలు బ్యాంకులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. III పి. పి. డబ్ల్యు. డి, హైదరాబాదుతారి పేర్న డిపాజిట్ యుద్ధకాల రసీదు ఈతలో డిపాజిట్ చేసి టెండరుతోపాటుగా పంపవలెను. జరిమాను మరియు టెండర్ ఫారములను రూ. 100/-+ అమ్మకం పన్ను (ఒక వందరూపాయలు మరియు అమ్మకం పన్ను) (తిరిగి యివ్వబడదు) చెల్లించి 10-6-86 సా. 2 గంటల వరకు యీ క్రింది పనితనంతాడిన కార్యాలయం నుండి ఇదివరి ఇనీషియేటివ్ క్లియరెన్సు పర్మిషన్లను తాలుకువచ్చి పొందవచ్చును. పైన పేర్కొన విధంగా దరావత్తు సొమ్మును చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడును.

టెండరుదారులు గత 2 ఏండ్ల కాలంలో, 2లక్షల (రెండు లక్షలు మాత్రం) విలువగల ఇటువంటి స్వభావపు మరియు స్థాయిగల కనీసం రెండు పనులను సంతృప్తికరంగా పూర్తిచేసినట్లు తగిన అధికారుల నుండి అర్హతమైన విదర్శనం దాఖలు పర్చినచో పరిమైన తరగతితో గల జూనియర్ పి.డబ్ల్యు.డి కాంట్రాక్టర్లకు టెండరు ఫారములు జారీచేయబడును.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. 22/86 తేది. 22-5-1986

ఈ క్రింది పనులకు సంబంధించి తేది. 9-7-1986 నాడు మ. 11 గంటల వరకు ఏజన్సీచేసిన టెండర్లు ఈ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	పని సుమారు విలువ రూ.	చెల్లించవలసిన దరఖాస్తు సొమ్ము డిపాజిట్ రూ.
	అదిలాబాద్ మరియు పింపలీకూటిమధ్య ఒక బ్రాడ్‌గేజ్ మార్గం నిర్మాణం		
	నిడివి 12640 m నుండి 16300m వరకు పార్శ్వపనులు మట్టిపని, వంతెనల నిర్మాణం పని, మరియు బిల్లు రవాణా-నిర్వహణ-టీవీ	24-20 లక్షలు	20,000

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత పారములో వుండవలెను. ఇందుకుగాను పెట్టు ఒకటికి రూ. 31-85లు చెల్లించి స్వయంగా తేది. 30-6-86 సా. 5.00 గం.ల వరకు లేదా పోస్టు ద్వారా రూ. 41-35లను చెల్లించి తేది. 25-6-86 వరకు పొందవచ్చును. ఈ సొమ్మును చీఫ్ క్యాషియర్, ఎస్.సి. రైల్వే, సికింద్రాబాద్, లేదా డివిజనల్ క్యాషియర్ (పి) ద. మ. రైల్వే, సికింద్రాబాద్ విజయవాడ-గుంతకల్, మరియు హుబ్లి వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపైగల ఏదైనా స్టేషన్ మాస్టరునకు గాని చెల్లించవలెను. నగదు రసీదును టెండరుపారములు జారీ చేయవలసిందిగా కోరు అభ్యర్థనతో పాటు యీ కార్యాలయమునకు పంపవలెను. ఈ కార్యాలయంలో సరాసరి చెల్లింపు అంగీకరించబడదు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. దరావత్తు సొమ్మును చీఫ్ క్యాషియర్ ద. మ. రైల్వే సికింద్రాబాద్ వారికి 8-7-86 నాడు మ. 2-30 గం.లకు ముందుగా చెల్లించవలెను. టెండర్లు 9-7-86 నాడు మ. 11-30 గం.లకు తెరువబడును.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
ఎస్ సి రైల్వే, సికింద్రాబాద్

PUB 132/86-87

నెలకు లక్షమంది యాత్రికులు

న్యూఢిల్లీ, జూన్ 4

దేశంలో నెలకు సగటున లక్ష మంది విదేశీయాత్రికులు వస్తున్నారు. ఇదివరకూలా కాకపై 25 శాతం అధికమని టూరిజం మంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు. ఈ ఏడాది తొలి మూడునెలలో యీ సంఖ్య చాలా పెరిగిందని ఇదివరలో ఏ ఏడాదిలోనూ కూడ ఇదే కాలంలో ఇంత సంఖ్య లెక్కకు రాలేదని తెలిపారు.

1985 నవంబరు నుంచి పెరుగుదల నూతనలు కనుపిస్తూవచ్చాయి. పంజాబ్ కాశ్మీర్ పరిస్థితులు మెరుగవడం ఒక కారణం పైగా ఎయిర్ ఇండియా విమాన సంస్థ ఐబిడిసి హోటళ్ళు ఎన్నో రాయితీలు ఇచ్చాయి. ఫెస్టివల్స్ ఆఫ్ ఇండియా చాలా మందిని ఆకర్షిస్తున్నాయి.

85-86లో మొత్తం పెరుగుదల 84.85శా పోలిస్తే 9.3 శాతం ఎక్కువ 86-87లో 10లక్షలమందికాదా త్సవి ఆశిస్తున్నాము.

ఐ.ఎస్.ఐ.పరిశీలనలో ఇది. 81-82లో మొత్తం 8 లక్షల మందిలో 24 శాతం విదేశీయులు మళ్ళీ సందర్శించారు.

"అవర్డజల్ ఇండియా" పథకం ఏప్రిల్ 16న ప్రారంభ మయింది. దానితో ప్యాకేజ్ టూర్ ఇచ్చు 20శాతం కాకా తగ్గింది. బహుశా కనీసలోనే ఇది మొదలయింది. క్రమంగా అమెరికా, జపాన్‌లకు కూడా వర్తింప జేస్తాం.

"ఇండియా అన్ ది హనీమూన్" పథకం క్రింద విదేశీ జూనియర్లకు ఖరీదు గుండా ఉపయోగించి వెలువల ఎక్కువ డిస్కౌంటు పెరుగుతూండే పథకంలో వారికి ఉచితవసతి, భోజన వసుపాయాలు కల్పిస్తున్నాం. పైగా వారికి ఎక్కువ వుండే 24 గంటల విరామ కాలంలో విహారయాత్ర అవకాశం కూడా ఇస్తున్నాం.

ఒక రోజుమించి వుండే వార్డులలో 10 శాతం తగ్గింపు ఇవ్వబడుతున్నదీ. స్వల్ప కాలికి "విసా" కూడా అవసరమైనది.

శ్రీనగర్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుగురించి ఏలా నిర్ణయం జరుగ లేదు. ఏమ్మ వద్ద వచ్చే ఏప్రిల్ నాటికి వాయుదూత్ సర్వీసులకు వీలుగా విమానాశ్రయం నవి చేస్తుంది.

కాశ్మీర్‌కు టూరిస్టు ప్రాంతాలకు అధికం చేసే ప్రయత్నం ఇండియన్ ఎయిర్ లైన్స్ ఒక బోయింగ్ సర్వీసు శ్రీనగర్ రోజూ నడపుతున్నది. ఎయిర్ లైన్సును రోజూ ఒక ఎయిర్ బస్ నడపాలని కోరుతున్నాం. శ్రీనగర్ నుంచి "లేకు" నడపడానికి ఎయిర్ లైన్సు అంగీకరించింది.

ఎయిర్ లైన్సు 30 శాతం రాయితీ తిరుగు ప్రయాణాలపై జులై 31 వరకు కల్పించింది. రైల్వేలు కూడా 25 శాతం రాయితీ ఇస్తాయి. అయితే ప్రయాణ కనీసం 500 కిమీ మేరకుండాలి.

శ్రీనగర్‌లోని హనీమూన్ కాటేజ్ సికారా సంస్థలు కూడా 25 శాతం రిబేటు ప్రకటించాయి.

టాక్సీలకు మీటర్లు అమర్చుతున్నారు. టాక్సీ డ్రైవర్లు విర్రవీగుతారు. ఆటోకాలాలలో ఫెస్టివల్ ఆఫ్ కాశ్మీరు జూన్ 15 నుంచి జరుగుతుంది. బాంబు స్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇలాంటివి కలకత్తా బొంబాయి, హైదరాబాద్, బెంగుళూరులలో కూడా నిర్వహిస్తారు.

ఏడవ ప్రణాళిక కాలంలో భారతీయ టూరిజం ప్రమాణ విస్తరణ గురించి నొక్కి చెప్పబడుతున్నది. నౌకర్యాల అభివృద్ధికి ప్రాముఖ్యం ఇస్తున్నారు. ఇక నుంచి భారత్ పెంపు రోజులు గడిపేందుకు వీలయిన దేశం రూపుదిద్దుకుంటుంది. వన్య మృగాలు, పర్వతారోహణ వీటి టూరిజం, ప్రత్యేకంగా వృద్ధ పర్యాటకులకు వీలుగా విమానాలు.

నోటీసు

శ్రీ ఎం. సుందరరావు, క్లర్కు (ఎస్.కె.) టి. నం. 3717. వేతన రాక్యార్డ్. విశాఖపట్నం జారీ

నోటీసు

శ్రీ ఎం. సుందరరావు, క్లర్కు (ఎస్.కె.) టి. నం. 3717 జారీ అయిన (i) 27 మార్చి 1985 నుండి 1 జూన్ 85 వరకు (ii) 22 జూన్ 85 నుండి ఇప్పటి వరకు (అనగా 10 సంవత్సరాలలో 85 నుండి బార్జీషీటు జారీ చేసిన తేదీ వరకు) గల కాలములో కలుగుతున్న వైరుధ్యాలు బయటపడింది. బార్జీషీటు రుజువుచేయబడింది. బార్జీషీటు అందుకోవడం జరిగింది. అంతేకాకుండా 1965 సి.సి.ఎస్ (సి.సి.&ఏ) రూల్సు యొక్క 14వ రూలు క్రింద విచారణకు ఉత్తర్వు చేయడమైనది.

(2) విచారణ నిర్వహిస్తున్నట్లు నిర్ణయించి అధికారిక అధికారి స్థానిక/శాశ్వత చిరునామాలకు పంపిన సమాచారం అందజేయకుండా "Left return to sender" అని వ్రాయబడి తిరిగి అధికారులచే తిప్పి పంపబడింది.

(3) అందువల్ల ఈ క్రింది సంతకందారుడు అనగా "డిసిప్లినరీ అథారిటీ"గా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ, శ్రీ ఎం. సుందరరావు, టి. నం. 3717 జారీని వెంటనే విధులకు హాజరుకావలసిందిగా/తనను ఎందుకు ఉద్యోగం నుండి తొలగించకూడదో కారణాలను యీ ప్రకటన వెలువడిన ఒక నెల రోజుల లోపల తెలుపవలసిందిగాను హుకుం జారీ చేయడం/విజ్ఞప్తిని పంపని పక్షంలో అతనికి ఏ అభ్యంతరాలు లేవని భావించి పనికి గడువు మించిన తర్వాత ఎక్స్ పార్టీగా నిర్ణయించబడును.

జె. ఎస్. నగ్న
కాన్సెప్ట్, రిక్రూట్‌మెంట్ సర్వీస్ మేనేజర్ (Per)
PES/8401/3717.
వేతన అకౌంట్స్, విశాఖపట్నం
14-05-1986

davp 681 (17) 86

కాంగ్రెస్ నాయకులతో లాల్‌డెంగా చర్చ

న్యూఢిల్లీ, జూన్ 4:

మిజోరమ్‌లో విద్రోహ కార్య కలాపాలు స్వస్తి పలకడానికి మరో పేవన్ ప్రకటన (యం. యన్. యఫ్.)కు కేంద్ర ప్రభుత్వానికి మధ్య జరిగే ఒప్పందంలో రాజకీయపరమైన అంశాల పరిష్కారానికి యం. యన్. యఫ్. నాయకుడు శ్రీ లాల్‌డెంగా కాంగ్రెస్ (ఐ) అగ్ర నాయకులతో సంగతిపరం నాడు ఇక్కడ చర్చలు జరిపారు.

హోంశాఖ సహాయమంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్ధా పరిషత్‌లో జరిగిన తీ చర్చల్లో కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్‌సింగ్, తూర్పు రాష్ట్రాలకు సంబంధించిన పార్టీ వ్యవహారాలకు ఇన్‌చార్జి శ్రీ ఎ. కె. ఆంటోనీ, మిజోరమ్ ముఖ్యమంత్రి శ్రీ లాల్‌థన్ హ్లా పాల్గొన్నారు. శ్రీ లాల్‌డెంగాతో పాటు ఆయన పార్టీకి చెందిన శ్రీ జె. జె. మిజాలెల్పుడు, శ్రీ జలాల్‌పేన్ హాలైనాలు.

చర్చలు చాలా స్నేహపూర్వకంగా సాగినట్లు యం.యన్.యఫ్. నాయకులు ఆ తర్వాత విలేకరులకు చెప్పారు.

లాల్‌డెంగాతో ఒప్పందం అనంతరం కాంగ్రెస్ (ఐ), మిజోనేషనల్ ఫ్రంట్ మధ్య పుంజుకుగిన రాజకీయ సంబంధాల గురించి నిర్ణయించేందుకు ఈ చర్చలు జరిగాయి.

అలాగే కాంగ్రెస్ (ఐ) యం. యన్. యఫ్. కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయం చర్చలకు లేదని శ్రీ లాల్‌డెంగా విలేకరులతో చెప్పారు.

తేదీ నిర్ణయం కాకపోకపోవడం త్వరలో మరోసారి కలుసుకుని చర్చలు జరపడానికి ఇరువర్గాలు అంగీకరించాయి. మిజోరమ్ శాంతి చర్చలో కాంగ్రెస్ (ఐ) నాయకులు. మిజోరమ్ ముఖ్య మంత్రి పాల్గొనడం ఇదే ప్రథమం

కడప జిల్లాలో బంద్ జయప్రదం

(ఆంధ్రపత్రిక విలేకరులు)

కడప, జూన్ 4:

కాలుష్యం నివారణ సమితి పిలుపు మేరకు జిల్లాలో బంద్ పూర్తిగా విజయవంతమైంది. ప్రజా జీవనం స్తంభించిపోయింది.

తెలుగుగంగ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు హాజరు కావడంతో నిరసనగా రాయలసీమ సంయుక్త కార్యాచరణ సమితి రాయలసీమ బంద్‌కు పిలుపు ఇచ్చింది.

దాదాపు అన్ని వ్యాపార సంస్థలు, పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, బ్యాంకులు, ప్రవేశ తపాలా కార్యాలయం, రోడ్డు రోడ్డు కార్యాలయాలు మూసివేశారు. తరగతులు, అర్థిక కార్యాలయాలలో కొన్ని విభాగాలు మాత్రం పని చేశాయి. బస్సులు, ప్రయివేటు జీపులు, చెదురుమదురుగా అటోలు, రిక్షాలు తిరిగాయి. రైళ్ళు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగ లేదు. బంద్ ప్రశాంతంగా, అహింసాయుతంగా జరిగింది.

బంద్ జయప్రదంగా జరగడానికి పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు, మీడియా అన్ని వర్గాలవారికి రాయలసీమ సమితి నాయకుడు దస్తగిరి ఎం. వి. మైసూరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బంద్ సందర్భంగా ఐదేళ్లలో వ్యాపార సంస్థల్ని మూసివేశారు. ఆంధ్రా బాంకు సిండికేటు బాంకులు / తెరవలేదు ప్రభుత్వ కార్యాలయాల్ని తెరిచివుంచినప్పటికీ సిబ్బంది హాజరుకాకపోవడంతో అనేక కార్యాలయాలు మూసివేయవలసివచ్చింది. పెట్రోలు రోజుకు బాబాపు 40 లారీలు, బాయిగా ట్రక్కులు నిలిచిపోయాయి. అనేక మండల కార్యాలయాలు పనిచేసినట్లు తెలియవచ్చింది.

బంద్ సందర్భంగా పట్టణానికి అనేక పోలీసు బలగాలను తరలించారు. బంద్ విజయవంతమైందని మాజీ ఎమ్మెల్యే దస్తగిరి ఎం. శేఖరాం పట్టణాన్ని ప్రకటించారు.

బంద్ పాక్షికం

రాజంపేట పట్టణంలో బంద్ పాక్షికంగా జరిగింది.

ఆర్టీసీ బస్సులు నడవక పోయినా కొన్ని ప్రయివేటు బస్సులు అరకొరగా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. బస్సులు తరగక పోకడంవల్ల పట్టణమంతా కర్ఫ్యూవాతావరణం నెలకొనింది.

పలువురు వ్యాపారులు తమ దుకాణాలను తెరవలేదు. ప్రజలు బంద్‌కు దూరంగా వట్టిండుకోలేదు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అళ్ళగడ్డ పట్టణంలో రాయలసీమ బంద్ జయప్రదమైంది. దుకాణాలు హోటళ్ళు, బ్యాంకులు, కోర్టులు కార్యాలయాలు మూసివేశారు. అన్ని దుకాణాలు రాకపోకలు నిలిచి పోయాయి కాలుకాలోని అన్ని పెద్ద గ్రామాలలోను బంద్ జయప్రదమైనట్లు యిక్కడికి వార్తలు అందాయి.

బ్యాంకు డ్రాఫ్టు ఫోర్జరీ కేసులో యువజనకాంగ్రెస్ నాయకుని అరెస్టు

సికింద్రాబాద్, జూన్ 4:

బ్యాంకు డ్రాఫ్టు ఫోర్జరీ కేసుతో సంబంధంవున్నదన్న అరోపణ మీద మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. హన్మంతరెడ్డిని సికింద్రాబాద్ అదికారులు అరెస్టు చేసి జోగిపేట కోర్టులో హాజరు పరచారని పర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షా బోద్దీన్ చెప్పారు. బ్యాంకు మేనేజర్ సంతకం ఫోర్జరీ చేసి రు. 6500 డ్రాఫ్టును హైదరాబాద్, వేంకటాద్రి ఆంధ్రాబ్యాంకు కాలో శ్రీ హన్మంతరెడ్డి మార్చుకోవడానికి చేసిన ప్రయత్నం వల్ల ఫోర్జరీ వ్యవహారం బయటపడిందని తెలిపారు. స్థానిక ఆంధ్రాబ్యాంకు శాఖ సిబ్బందిలో ఒకరికి ఈ కేసులో సంబంధం వుందన్నారు. అనుమానితుడు తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. (సం)

ముల్లాలపై బెనజీర్ ధ్వజం

లండన్, జూన్ 4

ఇస్లాంపేరుతో ప్రజలను మోసగిస్తే ముల్లాలు అధికారాన్ని కాజేసి నిరసిస్తున్నామని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షురాలు కుమారి బేనజీర్ భుట్టో అబ్జర్వర్ పత్రికతో జరిపిన గోష్ఠిలో చెప్పారు. మంచి మస్లీంగా జీవించాలంటే ముల్లాలు పెత్తనాన్ని తొలగించాలన్నారు.

రగడంతువల్ల నాకు బలమయిన విశ్వాసం వున్నది. కాని ఇస్లాం అంటే ముల్లాయేనని అర్థం చెప్పాడం సమంజసం కాదు. నేను ముస్లీంనే కురాన్‌వల్ల సమ్మకం వున్నది. నా దృష్టిలో ఇస్లాం అనేది సమానత్వం కోరించేమతం అని శ్రీ భుట్టో పేర్కొన్నారు. అర్థిక రాజకీయ రంగాలలో కూడా వుండాలి.

పరిపాలించే హక్కు మహిళకు లేదని ఇస్లాంలో ఎక్కడా లేదు. స్త్రీలకు సమాన హక్కులను ఇస్లాం మంజూరుచేసింది. వాడు దుష్టపనికి గురయినట్లు వుంటే మనుష్యుడంటే వాడు. ఆ సంగతి కురాన్ చెప్పుతున్నది.

ఈ సూక్తి పాకిస్తాన్‌లో వర్తించడం లేదు. అర్యజీలు జీయాకు లేనిపోని ప్రాముఖ్యత ఇస్తున్నారు. ముల్లాలకు కొన్ని చేస్తోంది.

అధికారాలు ప్రసాదించారు.

ఏ మతమైనా మతాన్ని ఎవ్వరూ కూడా రాజకీయ అవసరాలకు వాడకూడదు

విటమిన్ 'ఏ' మిక్కుటమైతే గర్భ శిశువుకు దెబ్బ

న్యూయార్క్, జూన్ 4

విటమిన్ ఏను, పొగాకును ఎక్కువగా వాడితే కడుపులో పిండానికి దెబ్బ అని మార్చ్ ఆఫ్ డైమ్స్ అనే ఒక సంస్థ ఒక పరిశోధన ప్రకటించింది.

అయితే ప్రజలు ఎక్కువ ప్రమాదకరమని భావించే కొన్ని ద్రవ్యగ్లు, యాంటి ఐయోటిక్స్, రక్తపోటుమందులు నిద్రమందులు విజయికి అంత ప్రమాదకరం కాదని కూడా ఆ నివేదికలో పేర్కొనబడింది.

పుట్టుకలో వైకల్యాలను గురించి పరిశోధనచేసే మార్చ్ ఆఫ్ డైమ్స్ అనే ఈ సంస్థ గర్భిణీలు ఆల్కహాలు వంటి విషాద పదార్థాలు వాడకూడని సిఫార్సు చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన 2-ఎ

గవర్నమెంటు మెమో. నెం.274/Ir/VIII/ జి. వో. ఆర్. టి. నెం. తేది. 17-4-86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి విజయనగరం జిల్లా అక్కర్ మండలము లింగంపల్లి, పొడరగాన్ గ్రామములలో పెడ్యూలులో చూపబడిన కార్యక్రమగు పంచాయితీ ప్రాథమిక కొలనాన్ నిర్మాణముకొరకు భూసేకరణకు పుద్దేశింపబడినదని సవరించబడిన 1923 వ సంవత్సరపు భూసేకరణ చట్టము 38 సవరించిన భూసేకరణ చట్టము 1984 సెక్షన్ 4 (1) క్రింద నోటు భూములకు సంబంధించిన యావన్మందికి యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇదివరకటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గవర్నరుగారు బోధన్ సబ్-కలెక్టరు వారికి, వారి పిమ్మటివారికి సవరించిన సెక్షన్ 4(2) క్రింద తమ అధికారములను తమకు అప్పగించుటకు తత్ప్రత్యాయి యిచ్చారు.

భూ సేకరణ చట్టములోని సెక్షను 1 (సి) క్రింద సబ్-కలెక్టరు బోధన్ గారికి నదత్త చట్టము సెక్షన్ 5(ఎ) క్రింద కలెక్టరుగారు చేయవలసిన కార్యము అను చేయుటకు కూడ అధికారములు గవర్నరుగారు ఇచ్చి మరియు నదత్త చట్టము 17(4) సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారములను మేరకు తమ భూసేకరణ చాలా జరుగుతు అయినప్పట్టికి నదత్త చట్టము యొక్క 5(ఎ) నిబంధనలు తమ భూసేకరణకు వర్తించవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగారు ఆదేశించారు.

షెడ్యూలు

జిల్లా: విజయనగరం మండలము : అక్కర్ గ్రామము: లింగంపల్లి, పొడరగాన్

సర్వే నెం.	భూమి వివరణ	పట్టాదారు/ అనుభవదారు	విస్తీర్ణము ఎ.గుం.	పొగ పన్ను
		సావర్ గాంవ్ గ్రామము		
అసిమ్ 11/2	పట్టాదారు	గజగారల వ. కాంతి	2-39	పొగ
12/2	అనుభవ	దాల్ క్రిష్ణప్ప వ. తుంగప్ప	1-10	
13/2	"	1) సీరాజి వ. కాంతి	3-32	పొగపడినట్టి
		2) శ్రీనివాసరావు వ. హుస్నాప్ప		
		3) తుంగ్రకాంత్ వ. శేషరావు		
		4) మాళ్ళకాంత్ వ. శేషరావు		పొగ
14	"	లింగాపు, వ. శేషరావు	24-00	పొగపడినట్టి
				పండినట్టి
15/2	"	లింగాపు, వ. శేషరావు	7-18	పొగ
17/1/2	"	1) దాగిరెడ్డి, వ. తుంగరెడ్డి	2-39	"
		2) మాధవరావు, వ. గుండెరావు		
		3) హన్మంరెడ్డి, వ. లింగారెడ్డి		
17/2/1	"	హన్మరెడ్డి, వ. లింగారెడ్డి	16-05	"
18/2	"	పుండలీక్, వ. హల్లప్ప	14-37	"
			ఎ. 73-20	
		లింగంపల్లి గ్రామము		
49/2	అసిమ్ పట్టాదార్లు	హుస్నా, వ. గంగ్యా	13-14	పొగ
		2) పిట్యా, వ. గంగ్యా		
		3) పిందరి, వ. గంగ్యా		
		4) పెంట్యా, వ. హన్మంతు		
		5) హుస్నా, వ. హన్మంతు		
		అనుభవదార్లు		
		1) హుస్నా, వ. హన్మంతు		
		2) పెంట్యా, వ. హన్మంతు		
		3) హుస్నా, వ. గంగ్యా		
		పట్టాదార్లు		
50	"	1) హన్మంతపురి, వ. రతన్‌పురి	15-00	పొగ
		2) గణేశ్‌పురి, వ. పర్సింగ్‌పురి		
		అనుభవదార్లు		
		1) శంకర్‌పురి, వ. హన్మంత్‌పురి		
		2) పర్సింగ్‌పురి, వ. గణేశ్‌పురి		
		3) డి గంబర్‌పురి -డిటో-		
51/2	"	-డిటో-	2-39	"
52/2	"	1) సంత్య, వ. బాల్య	1-39	"
		2) బాల్య, వ. బాగ్య		
			ఎ. 33-02 గుం.	
			మొత్తం రకం ఎ. 106-22 గుం.	

(సం) ఎం. డి. ఇబ్రహీముద్దీన్ వహాజ్,
ఎక్సిక్యూటివ్ డిప్యూటీ కలెక్టరు, ఆం. ప్రభుత్వం

తెలుగు సమాచారం CIPR No. 1761/Ad-I/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

కలెక్టర్, మహబూబ్‌నగర్ ప్రొసిడింగ్స్

నెం. 8 సి5/3204/86 తేది. 28.4.86

దిగువ షెడ్యూలులో ఉదహరించబడిన భూమి మహబూబ్‌నగరు జిల్లా వరూకొనగర్ మండలం మరియు గ్రామములో ఉన్నటువంటివి ప్రజోపయోగ కార్యక్రమాలకు అనగా ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డువే గృహ నిర్మాణకొరకు 1923, భూసేకరణ సవరణ చట్టం క్రింద సవరించబడ్డ భూసేకరణకు తెలియజేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇందు నిమిత్త రెవెన్యూ డివిజనల్ అధికారి, మహబూబ్‌నగర్ గారిని వారి నిమ్నలిఖిత, సవరణ చట్టం, సెక్షను 4 (1) పేర్కొబడ్డ అధికారాలను వినియోగించుకొనుటకు అధికారమిచ్చియున్నారు. సెక్షన్ 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, రెవెన్యూ డివిజనల్ అధికారి, మహబూబ్‌నగర్‌గారు సెక్షన్ చట్టం క్రింద కలెక్టర్ విధులను నిర్వర్తించుటకు నియమించబడినారు.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్‌నగర్ మండలము: వరూకొనగర్ గ్రామము : వరూకొనగర్

క్ర సంఖ్య	భూమి పట్టాదారుని పేరు అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణము సాగు లేక నీరు
అసిమ్ పట్టా	స.నెం. 201	9-23
"	స.నెం. 210	20-09
"	స.నెం. 213/ఎ	12-35
	ఎర్రగుంట్ల అనుభవ్యు.	(3) కోళ్ళ
	కె. వెంకటరావు, వి. సాంబయ్య	పొరములు
	ఇ. వీరశేఖర్‌రావు.	
	కె. సాంబశివరావు, పి. జనయ్యతి.	
	పి. వెంకయ్య, ఎం. తిరుపతయ్య	
	బి. దేవిదుమారి, పి. బ్రహ్మయ్య.	
	పెద్ది శేఖర్‌రావు	
"	స.నెం. 213/బి	6-00
		మొత్తం ఎ. 48-27

(సం) భట్టాచార్య
కలెక్టర్, మహబూబ్‌నగర్

తెలుగు సమాచారం CIPR No. 1773/Adl/C2/86

నేటి సభలు

12-45 మధ్యాహ్నం, సాయంత్రం 4-00 ఉన్నతవిద్యాకార్యక్రమం.
6-30 సాయంత్రం రంగాలా కార్యక్రమం.
6-55 లలిత సంగీతం.
7-20 జనరంజక సంక్షేమ కార్యక్రమంలో వార్తలు.
7-30 వార్తలు.
7-45 వాణిజ్యం.
8-10 చిత్రల హరి.

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్.
9-00 సర్వజనారోగ్య సమర్పిత టి.వి. చిత్రం.
9-30 ఆంగ్లంలో వార్తలు.
9-50 ప్రసారమయ్యే హిందీ క్విజ్.
10-20 గ్రేవింగ్ ది గంగా.
10-45 ప్రపంచ వాతావరణ పరిరక్షణ దినంపై చిత్రం.
11-10 జాతీయ సంగీత కార్యక్రమం-తుమవేశ్వర మిశ్రా పయోలిన్.
11-40 ముఖ్య వార్తలు.

ఆకాశవాణి కార్యక్రమాలు

హైదరాబాద్, జూన్ 5

6-00 వందేమాతరం. సుప్రభాతం. భక్తి గీతాలు. వార్తలు. వార్తల సమీక్ష. ఈ రోజు పండుగ. ఆరోగ్యం. ఆధ్యాత్మిక చింతన. సంగీత కచేరి. వార్తలు. ఈ రోజు పండుగ. ఆరోగ్యం. ఆధ్యాత్మిక చ

నిరాయుధీకరణ సమావేశం వాయిదాపై 13 న నిర్ణయం

న్యూయార్క్, జూన్ 4:

నిరాయుధీకరణపై మంత్రులస్థాయి అంతర్జాతీయ సమావేశం వాయిదాకు ఇటీవల జెనీవాలో జరిగిన ప్రయత్నంపై నిరస్త్రీకరణ సమితి వర్ధమాన దేశాలు, పంచన్న దేశాలు పరస్పర విరుద్ధ భావాలు వ్యక్తం చేశాయి.

నిరాయుధీకరణకు, అభివృద్ధికి గల సంబంధంపై 1984 సంవత్సరంలో సమితి సర్వప్రతినిధివర ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీనిపై సమితి అధ్వర్యంలో జరగవలసిన సమావేశానికి హాజరుకావడానికి అమెరికా ఇష్టపడకపోవడం పట్ల ప్రతిపాదనపట్ల అసంతృప్తి వెల్లడించారు. ఈ సందర్భంలో సమితి సభ్యదేశాలన్నిటికీ ప్రాతినిధ్యం వుంది. గత రెండేళ్ళుగా సమావేశ నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారతదేశం ఇందులో ప్రముఖపాత్ర వహించింది.

సమావేశానికి ఏర్పాట్లుపరిగా జరగలేదని ఫ్రాన్సు చెప్పిన కారణాన్ని శ్రీ దూబే తిరస్కరించారు. సమావేశం జరపకపోతే ప్రపంచ దేశాలు ఈ సందర్భంపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయడమేనని ఆయన అన్నారు.

అణ్వస్త్రాలలో ఒకటి పాల్గొనకుండా సమావేశం జరిపే ప్రయోజనం లేదని కూడా ఫ్రాన్సు పేర్కొంది. కాని ఎందుకు హాజరు కాదలచలేదో అమెరికా వెల్లడించలేదు.

పశ్చిమ ఎడారికి సమావేశాన్ని వాయిదా వేయడానికి ఇష్టపడకపోతే ఇచ్చిరంగా నిర్ణయించాలని అధ్యక్షుడికి మళ్ళీ తిరుగు వుండకూడదని శ్రీ దూబే డిమాండ్ చేశారు.

ఏదో ఒక నిర్ణయం గైకొనేందుకు సన్నాహక సంతం ఈ నెల 13న సమావేశమవుతుంది.

★ 6 గురు 'సిస్టర్స్' అగ్నికి ఆహుతి

డల్లాస్ మహానగరం మధ్యన ఉన్న ఒక కాన్వెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వలితంగా 6గురు నన్నులు (సిస్టర్స్) మరణించారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగింది. ఇంకా మంటలు చల్లార్చలేదు. అగ్నిమాపక దళం మంటలను ఆర్పివేసింది. ఎట్లాగో 15 మంది సిస్టర్స్ తప్పించుకున్నారు. ఈ పాఠశాల 19వ శతాబ్దం నాటిది. ఇంకా ప్రమాదం ఎందుకు జరిగి దో తెలియదు.

హిమపాతంలో పర్వతారోహకుల మృతి

న్యూఢిల్లీ, జూన్ 4:

గార్వాల్‌లోని హిమాలయా ప్రాంతంలో 7,075 మీటర్ల ఎత్తునవున్న పాబాబంధ్ శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్ళిన ఫ్రాన్సు పర్వతారోహకబృందం హిమపాతంలో మరణించినట్లు ఇక్కడి భారతీయపర్వతారోహణసంస్థకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీ భారత్‌సింగ్ నాయకత్వంలోని ఈ బృందంలో నలుగురు సభ్యులున్నారు. శ్రీ నాంగ్ నాయకత్వంలోని ఒక పోర్టరు హిమపాతం నుంచి తప్పించుకున్నట్లు బయట పడ్డాడు.

ఆరువేల మీటర్ల ఎత్తున శిబిరం ఏర్పాటు చేసుకుంటుండగా మే 21 న ఈ ప్రమాదం సంభవించింది. రేడియో కూడా మంచులో కూరుకు పోవడంతో వెంటనే సహాయం అందలేదు. శ్రీ నాంగ్ అతికష్టం మీద ఉత్తరఖండ్ చేరుకుని కబురుపెట్టాడు.

అస్సాంలో మలేరియాకు 64 గురు బలి

గౌహతి, జూన్ 4:

అస్సాం నల్బారి జిల్లా తముల్పూర్ పట్టుపల్లి గ్రామాలలో ప్రజలు ఏప్రిల్ మధ్య నాలామలికి మలేరియా, కలరా, పచ్చకామెర్లు తగిలి విరేచనాలు మొదలై అనారోగ్యాలతో బాధపడుతున్నారు.

ముఖ్యమంత్రి మహంత ఆరోగ్య శాఖ మంత్రిని వెంటబెట్టుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రత్యేక చికిత్సా కేంద్రాలను సందర్శించి పరిస్థితులను కట్టుదిట్టం చేశారు. ఒక్క మలేరియా వ్యాధే 64 మందిని పొట్టన పెట్టుకుంది. పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉన్నట్లు తెలిసింది.

ప్రముఖ సైంటిస్ట్ సకరోవ్‌భార్య రష్యాపునరాగమనం

రష్యా అధికారాన్ని దిక్కరించిన ప్రోవియట్ సైంటిస్టు ఆండ్రి సకరోవ్ భార్య ఎలెనాబోనర్ 6నెలలు జైళ్ళపదేశాల్లో చికిత్సపొంది మాస్కోకు వచ్చింది. విమానాశ్రయంవద్ద స్నేహితులు, పత్రికల వారు స్వాగతం చెప్పారు. కొద్దిరోజులపాటు మాస్కోలోగడిపి అమె గోర్కీపట్టణానికి వెళ్ళి అక్కడ ప్రవాసంలోవున్న భర్తను కలుసుకుంటారు. ఆమె విశ్రాంతి తీసుకొంటామని పత్రికల వారికి చెప్పారు. అమెవెంట ఇద్దరు అమెరికా కాంగ్రెసు సభ్యులు వచ్చారు. వారు ఆమెను దిగబెట్టి తిరిగి అమెరికా వెళ్ళిపోతారు.

సాష్టాంగ పడితే సిట్లదానం !

కొత్తగూడెం, జూన్ : 4 : మన ముందు కమ్యూనిస్టులు ముఖ్యమంత్రిని దూషిస్తూ, రామారావు కనబడగానే సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారని, అది చూచి ముఖ్యమంత్రి ఎవో కొన్ని సీట్లు దానంచేస్తున్నారని కష్టజీవుల పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు కాదని ఒక్క కాంగ్రెస్‌పార్టీ మాత్రమే పేదల కోసం పోరాడుతుందని శ్రీ బి.దయానంద తెలియజేసాడు.

సర్వారం గ్రామములో యువజన కాంగ్రెసు నాయకత్వంలో జరిగిన జెండా ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెసు నాయకులు శ్రీ బి. దయానందర్ కమ్యూనిస్టులను తీవ్రంగా విమర్శించాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో గిరిజన, హరిజనులకు రక్షణలేకుండా పోయిందని విమర్శించాడు.

తొలుత సర్వారం సందాయితీ అధ్యక్షులు శ్రీ బి. మంగిళ్య కాంగ్రెసు జెండాను ఆవిష్కరించాడు. అధ్యక్షుడుగా శ్రీ భూక్యా హరిరాం వ్యవహరించాడు. బి. శంకర్, కె. రాజు, ఎం. రాము తదితరులు ప్రసంగించారు.



ఎం. ఎస్. రెడ్డి సమర్పించు ఎం. ఎస్. ఆర్ట్ మూవీస్ వారి "తరంగాలు" చిత్రం షూటింగు ప్రారంభం మే 26వ తేదీన హైదరాబాదులో జరిగిన సందర్భంలో — తొలిషాట్‌లో పాల్గొన్న కళ్యాణచక్రవర్తి జీవితంపై క్లాప్ ఇస్తున్న మయూరీ ఫిలిం జనరల్ మేనేజర్ కేశవరావు దర్శకుడు కోడిరామకృష్ణ, నిర్మాత క్యాంప్రసాద్‌రెడ్డి కెమెరామెన్ పి. లక్ష్మణ్ కెమెరా స్విచ్ ఆన్ చేస్తున్న శ్రీ సాయిరాం ఫిలింస్ మేనేజింగ్ పార్ట్నర్ విజయకుమార్

సిక్కిం ముఖ్యమంత్రి బెదిరింపులపై తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 4:

పశ్చిమ బెంగాల్‌లో నేపాలీలు అధికంగా నివసించే మూడు జిల్లాలలో 'గూర్ఖాలాండ్' ఏర్పాటు చేయాలని ఒక పక్క తీవ్రస్థాయిలో ఆందోళన సాగుతుండగా, సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ నర బహదూర్ భండారి చేస్తున్న బెదిరింపులు జాతీయ కక్షలకు ఆందోళన కలిగిస్తున్నాయి.

సిక్కిం స్థిరపడిన 80 వేల మంది నేపాలీలను భారత పౌరులుగా రాజ్యాంగం ఎలిమినిచ్చిన అధికారాలతో నేపాలీ భాషను చేర్చమని నేపాలీలు, లెప్చాలు భోట్టియా తెగవారికి రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంటులో రిజర్వు స్థానాలు ఏర్పరచాలని శ్రీ భండారి డిమాండ్ చేశారు.

1987 సం॥ మే 16లోగా ఈ మూడు డిమాండ్లనుఆమోదించకపోతే తర్వాత వరి ణామాలకు కేంద్రమే బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల 'గూర్ఖాలాండ్' కోసంసాగుతున్న ఆందోళన తరచుదేప్రారంభిస్తానని ఆయన హెచ్చరిక అంతర్గార్థమేమో తెలియదు.

పత్రిక విలేకరుల గోష్ఠిలో శ్రీభండారి తన డిమాండ్లను వెల్లడించినప్పుడు మాట్లాడిన ధోరణి విచిత్రంగా వుంది. కేంద్రం తన డిమాండ్లను అంగీకరించక పోతే భండారి అంటే ఎమిటో తెలుస్తుంది" అని ఆయన అన్నాడు.

భండారి డిమాండ్లలో ఏదీ వెంటనే నుణ పూగా ఆమోదింపబడలేదు కాదు. బెదిరింపుల ద్వారా సాధించుకోవడే కాదు. నేపాల్ నుంచి గూర్ఖాలవలస 19 శతాబ్ది చివరలో ప్రారంభమైంది. నిరంతర పొట్ట చేత పట్టుకుని వచ్చినవారే బ్రిటిష్ ప్రభుత్వం కూడా తక్కువ కూలీకి పని చేసే నేపాలీల వలసను ప్రోత్సహించింది ఇలా వలస వచ్చినవారిలో ఎక్కువ మంది స్వదేశం తిరిగి వెళ్ళిన అనేక మంది సిక్కిం, డార్జిలింగ్ త్రిపుర మేఘాలయా అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లలో స్థిర పడ్డారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత-నేపాల్ మధ్య వలస వచ్చిన నేపాలీల గురించి ఒక ఒప్పందం కుదిరింది. ఉపాధికోసం నేపాలీలు మన దేశంలోకి యదేచ్ఛగా రావడానికి భారత ప్రభుత్వం అనుమతించింది. అయితే పౌరుడికి పౌరహక్కులు ఇస్తామనే హామీ ఏదీ లేదు.

ఇప్పుడు భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈశాన్య ప్రాంతంలో అనాదిగా కక్షలను ఎదుర్కొంటున్న స్థితిలో ఇటు సిక్కిం ముఖ్యమంత్రి అటి బెంగాల్‌లోని నేపాలీనాయకుడు శ్రీ గిసింగ్ ఆందోళన ప్రారంభించడం గమనార్హం కేంద్ర ప్రభుత్వాన్ని భయపెట్టి లొంగదీయడానికి ఇదే వరైన సమయమనీ వీరు భావిస్తూ వుండాలి.

అనుమతి లేకుండా వున్న అనేక మంది నేపాలీలను ఇటీవల మేఘాలయ అస్సాం మంది అంటివేశారు. ఇది శ్రీ గిసింగ్‌కు మంచి ఆయుధంగా దొరికింది. నేపాలీలకు ప్రత్యేక రాష్ట్రం లేకపోతే వారిని దిస్కోమిట్ అని ఆయన ప్రచారం చేస్తున్నాడు. భారత జాతీయ పతాకం ఎగురవేయబోమని జాతీయ గీతం పాడబోమని కూడా ఆయన ప్రకటించాడు.

"గూర్ఖాలాండ్" డిమాండ్‌పై అంతర్జాతీయంగా ప్రచారం కోసం శ్రీ గిసింగ్ కొన్ని పాశ్చాత్య దేశాల సహాయం కోరినట్లు కూడా చెప్పాడు.

పశ్చిమ బెంగాల్‌లో విశాలంగా స్థిరపడిన నేపాలీ విద్యావిధానాల్లో చదువుకోగం కూడా ఎక్కువగా వుంది. గూర్ఖాలాండ్ నినాదానికి ఈ వర్గంలో ఆదరణ కన్పిస్తున్నది.

పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వం నేపాలీలు అధికంగా నివసించే డార్జిలింగ్ జర్సియాంగ్, కాలింపాంగ్ ప్రాంతం అభివృద్ధికోసం కేంద్రం ఇచ్చిన రెండుకోట్ల రూపాయలను వేరే ప్రాంతాలకు మళ్ళించిందని కేంద్ర ప్రణాళిక శాఖ సహాయ మంత్రి శ్రీ అజిత్ సంగా ఆరోపించారు.

శ్రీ గిసింగ్ ప్రారంభించిన ఉద్యమానికి సిక్కిం ముఖ్య మంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరైన శ్రీ దెవ విట్టల్ తోడ్పాటునిస్తున్నదని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ సుబిత్రా ముఖర్జీ ఆరోపించడం కూడా గమనార్హం శ్రీ గిట్టలా అంగీకరించాడు. శ్రీ తిండాల్ కథనం పనుకూలిస్తున్నదని శ్రీ ముఖర్జీ ఆరోపించాడు.

"గూర్ఖాలాండ్" ఉద్యమం ఇంతింతై వటుడింతై లాగా దేశ సమగ్రతకే ప్రమాదంగా పరిణమించవచ్చునని జాతీయ వాదులు భయపడుతున్నారు.

బంగారప్పకు కోర్టు ధిక్కారం నోటీసు

బెంగళూరు, జూన్ 4

కర్ణాటక శాసనసభ్యులు కాంగ్రెస్ (ఐ) ప్రతిపక్ష నాయకుడు శ్రీ యస్. బంగారప్పకు, మరో ఇద్దరికి కర్ణాటక హైకోర్టు కోర్టు ధిక్కార నేర విచారణకు నోటీసులు జారీ చేసింది.

షిమోగా జిల్లా అక్కవల్లి గ్రామంలో ఒక భూమి గురించిన వివరంలో ఈ నోటీసులు జారీ అయాయి. ఈ భూమి తమకు దక్కాలంటూ ఇద్దరు వ్యక్తులు చేసుకొన్న పిటిషన్లను భూమి వివాదాల ట్రిబ్యునల్ తోసివుచ్చిన తర్వాత శ్రీ బంగారప్ప ఆ భూమిని కొన్నారు. అయితే 1975 సంలో ఆ భూమి తమకు కౌలుకు ఇచ్చినందున, దీనిని భూమి లేనివారికి పంచడానికి వీలుగా ప్రభుత్వానికి అప్పగించాలని కొందరు వ్యక్తులు హైకోర్టుకు వెళ్ళారు. ట్రిబ్యునల్ విచారణలో వలు తోటి పాట్లు వున్నందున, మళ్ళీ జరపాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.పి. తోపన్న ట్రిబ్యునల్‌ను కోరారు. రిట్ పిటిషన్‌లో విచారణకు వచ్చిన సమయాలు బంగారప్ప, మరో ఇద్దరు తరపున హాజరైన న్యాయవాది ఈ కేసును మరో న్యాయమూర్తికి అప్పగించాలని కోరారు. కారణం పేర్కొనకుండా ఇలా కోరడం కోర్టును అవమాన పరచడమే నని జస్టిస్ తోపన్న అభిప్రాయ పడ్డారు.

అటవీ సంపద భద్రతకు చర్యలు

అక్కమూరు, జూన్ 4

అటవీ సంపద దొంగరవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం రేంజి ఆఫీసర్లకు గార్డులకు, జీపులను, వైర్లెస్ వెట్టను ఏర్పాటు చేస్తుందని అటవీ శాఖామంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి చెప్పాడు.

వంటచెరకు కొరత వివారణకు పిల్లర విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం నాయకుడు శ్రీ వంగాల శేఖరమిరెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశాడు. ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని వంట చెరకు కేంద్రంతో పాటు వ్యవసాయపని ముట్లు కూడా అటవీశాఖ విక్రయించాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించాడు.

అడవి నుంచి కలప, కొండగొర్రె పేకరించడానికి రైతులకు వెట్టిలుయిస్తాం దాలని ఎమ్మెల్యే శ్రీ ఖుద్దూవెంగళ్రెడ్డి కోరారు. మంత్రి ఈ విషయాన్ని కూడా అధికారుల దృష్టిని తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రికి పదవుడ ప్రజా ప్రతినిధులు, యువకులు స్వాగతం చెప్పారు. (కం)

ఉప్యూటీ మేయర్ పైన, ప్రభుత్వం పైన చంద్రయ్యగుడి నివాసులఆగ్రహావేశాలు

యూసుఫ్‌గూడా, జూన్ 4

యూసుఫ్‌గూడా నియోజకవర్గంలోని మూసన్న పేటలో తండ్రయ్యగుడిని నివాసులుగోరు రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యానికి వల్ల దాదాపు 600 గుడిసెల్లో నివసిస్తున్న జనసాయకత్వంపేనుకొంటున్నవారు ఇప్పుడు సమస్యలుబాధలను ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం ఇక్కడి కార్పొరేటర్, కార్పొరేషన్ కూడ పట్టించుకోకపోవడంతో ప్రజలు తమ్మ, గుడిసెవాసుల అధ్యక్షుడు మరోకొంతమంది పట్టణ ఉపాధ్యక్షుడు రిజిస్ట్రేషనుండి ఎన్నికయిన డిప్యూటీ మేయర్ ఎస్. కె. మొబిన్‌ను కలుసుకొని తమసమస్యలు విన్నవిస్తే "మీకు మీ కాపవ పట్టుకోండి" అని పెలవిస్తారు. మీకు మా ఆస్తిమందేరదా కార్పొరేటరుగా ఎన్నికయ్యారు. మా సమస్యలు పట్టించుకోకపోవడం ఏమిటి అనిపిలిస్తే, ప్రభుత్వం మాదగ్గర ఇదుపోలేవని నిర్లక్ష్యపైఖరి అవలంబిస్తున్నారు. పైగా మీ కాపవపట్టుకోండి కలుపుకుంటే వెళ్ళండి మీసమస్యలు పరిష్కరిస్తారని ఆయన వలహాఇచ్చారని గుడిసెవాసులు ఆగ్రహించారు.

ఈ గుడిసెవాసులకు ప్రభుత్వం రెండు నెలల్లో పట్టాలు పంపిణీచేసేందుకు కాని ఆ రెండేళ్ళు ఒకవేళ వెడిపోవడం రెండో దానిలో మీకు దారగామాత్రం రావడం ఆ గొట్టపుపట్టాలను మరికలకోటుకు త్రవ్వ కాము హామీఇచ్చి బాలోర్కార్పొ వాడు వెళ్ళిపోయారని, ఇంతవరకు మళ్ళీ కలిసి లేదని ఆస్తిప్రజలు ఫిర్యాదులు చేశారు.

ప్రజల కోరిక మేరకు నగరమెట్రో పాలిటన్ వాటర్ వర్క్సువారు వెళ్ళిపోయారని ట్యాంకర్లద్వారా సరఫరాచేసే పీటు కొన్ని ఆస్తిదారులకే పరిమితమైందని మాఆస్తిలో ట్యాంకర్లు అసలేకనిపించడం లేదని తండ్రయ్య గుడిసెవాసులు గోడు విన్పించారు.

ఈ బస్తీలో అసలు రోడ్డేవేయలేదని అక్కడక్కడ గుంటలు వుండడంచేత వర్షాకాలంలో నీరునిండిదోమలు తలవ ఆ రోడ్డుపై పడిచేవారికి మరీ ఇబ్బందిగా ఉంటుంది. దీనికితోడు ఈ ప్రాంతంలో మద్యపైన ఒక వీధినీసం కూడా కనిపించదు.

ఎన్నికలయిన తరువాత మా సమస్యలు పరిష్కరించే నాదుడె లేడని ఆ అసూయక గుడిసెప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు.

మాకు ఇక్కడ ప్రభుత్వపరుగుదొడ్లు మూత్రశాలలు లేవని, దానివల్ల మేమునానా ఇబ్బంది పడుతున్నామని, ముఖ్యంగా మహిళలకు కష్టమౌతుందని ఇక్కడి మహిళలు ఫిర్యాదులు చేశారు. నగరంలో నివసిస్తున్న మా పరిస్థితి ఇలావుంటే మరెక్కడో మాదుమూం ప్రాంతాలలో నివసించే వారిపరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోవచ్చు. వెంటనే మాకు ప్రభుత్వ మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించి మాకు సౌకర్యాన్ని సమకూర్చాలని ఇక్కడి ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ దగ్గరలో చెత్తకుండీలు లేనందున వీరు రోడ్లపైన చెత్త వెస్తున్నారు. మున్సిపల్‌వాడు ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడంలేదు గాలివస్తే దాలు రోడ్డుపై నిలిచివున్నచెత్త ఇంట్లలోకి వస్తుందని ఇక్కడ నడిచే పాదచారులకర్రల్లో చెత్త పడి మరీఇబ్బందికలుగుతున్నదని తెలిపారు ఇక్కడి ప్రజలు. (కం)

"క్రాస్ ఓటింగుకు పాల్పడలేదు"

ఆదోని, జూన్ 4

తాను క్రాస్ ఓటింగుకు పాల్పడినట్లు రూపొందే రాజీనామా చేయగలనని ఆదోని శాసనసభ్యుడు శ్రీ రాయచోటిరామయ్య అన్నాడు.

శ్రీ రామయ్యతోపాటు ఆదుగురు కిసి.ఐ. సి.సి. కార్యదర్శి శ్రీ మూపనార్ షోకాజ్ నోటీసులు పంపాడు. తాము పంపాయి యివ్వటానికి 14రోజులు వ్యవధి యిచ్చారని మే 31న నోటీసులు అందాయని శ్రీ రామయ్య తెలిపాడు.

రాజ్యసభ అభ్యర్థి ఎంపికలో శ్రీ జలగంపెంగళరావు కాంగ్రెసు ఎంఎల్. ఏలను సంప్రదించలేదని ఆయన అన్నాడు. శ్రీ కె.విజయభాస్కరరెడ్డికి రాజ్యసభ టిక్కెట్టు యిచ్చాలని 50మంది ఎం.ఎల్. ఏల సంతకాలతో విజ్ఞప్తి చేశామని తరువాత శ్రీ కె.ప్రభాకరరావు అధ్వర్యంలో 6గురు ఢిల్లీకి వెళ్ళి 45మంది ఎం.ఎల్. ఏల సంతకాలతో మహజరు శ్రీ పోకేదార్ తదితర నాయకులకు సమర్పించారని శ్రీ రామయ్య తెలిపాడు.

సంతకాలు చేసిన మొత్తం 45 మందిపై తర్వ తీసుకోవాలని, కేవలం 7 గురికి షోకాజ్ నోటీసులు యివ్వటంలో 'ధర్మం' లేదని ఆయన అన్నాడు. కాంగ్రెస్ పార్టీకి ఇలాంచేకూరటానికి శ్రీ విజయభాస్కరరెడ్డికి రాజ్యసభ టిక్కెట్టు యివ్వాలని కోరాము కాని, అధికారి అభ్యర్థి శ్రీ స్వామినాయక్‌కు వ్యతిరేకంగా పనిచేయలేదని శ్రీరామయ్య అన్నాడు.

తాను క్రాస్ ఓటింగ్ చేసినట్లు నిరూపిస్తే పార్టీ క్రమశిక్షణకోసం ఎం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేయటానికి సిద్ధమేనని శ్రీ రాయచోటి రామయ్య అన్నాడు. (కం)

బి. జె. పి. ఆరోపణ: శాసనసభ్యుని ఖండన

హైదరాబాద్, జూన్ 4

తాము మా ఆక్రమణలు చేశామని బి. జె. పి. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారుదత్తాత్రేయ. యువమోర్చా నాయకులు తమపై చేర్చిన ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవంలేదని కోడూరు మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ కె నారాయణయ్య. కోడూరుకాపన సభ్యుడు శ్రీ పెంటయయ్యలు స్పష్టం చేశారు.

వారిరువురు వేరు వేర్వేరు ప్రకటనలు చేస్తూ రాజకీయంగా తమపై అధికారం సాధించలేక బి. జె. పి. నాయకులు ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నారని వారు పేర్కొన్నారు. స్థానిక బి. జె. పి. నాయకులేకు తంత్రాలతో కులతత్వాన్ని రెచ్చగొడుతున్నారని వారు ప్రభుత్వోద్యోగం చేశారు.

తాము ఎలాంటి భూ ఆక్రమణలు చేయకపోయినా దొంగగా ఎత్రాలమ సృష్టించి తమపై బురదజల్లుతున్నారని వారన్నారు.

వన్నె బంగారానికో చిన్న పరీక్ష

మెరిసేదంతా బంగారం కాదు, అయితే అసలైన బంగారమేదో నిపలుగా చెప్పేందుకు వట్టిచు ఆర్మనీలోని దిగుసా అనే సంస్థ ఒక పరికరాన్ని తయారుచేసింది. పరికరం బంగారం యొక్క సహజమైన దోలనాలనుకొలుస్తుంది. పరీక్షించే వస్తువు యొక్క ఆకారం, పరిమాణాలను కూడ గణనలోనికి తీసుకొని దోలనాల సహాయంతో బంగారమో కాదో నిర్ధారిస్తాడు. ఈ దోలనాలతో బంగారాన్ని ఇతరలోహాల నుండి సులభంగా తనిపెట్టవచ్చు ముఖ్యంగా బ్యాంకుల వారి ఉపయోగం కోసం దీనిని రూపొందించడం జరిగింది. ఇంకా బంగారం కాకపోయినా బంగారమని నమ్మించటానికి ప్రయత్నించే మోసగాళ్ళకు కష్టమైన రోజులే. (గ్లోబ్)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన 2-ఎ

గవర్నమెంటు మెమో. నెం.474/ir/VIII/ ఇరిగేషన్ డిపార్టుమెంట్ తేది. 17-4-86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి విజామాబాదు జిల్లా జక్కల్ మండలము లింగంపల్లి, సాపర్‌గావ్ గ్రామములోని పెద్దూలదాలా భూములు ప్రజోపయోగార్థమగు పంజయి ప్రాజెక్టు కొలవానాల నిర్మాణముకొరకు భూసేకరణకు పుద్దేశించబడినదని నవరించబడిన 1923 వ సంవత్సరపు భూసేకరణ చట్టము 38 వసరించిన భూసేకరణ చట్టము 1984 సెక్షన్ 4(1) క్రింద సదరు భూములకు వరబంధించిన యావన్మందికి యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇందుమగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గవర్నమెంటువారు బోధన్ సబ్-కలెక్టరు వారికి, వారి నిబ్బందికి పని-వారికి భూసేకరణ సెక్షన్ 4(2) క్రింద సంక్రమించిన అధికారములను కలాజంచుటకు ఉత్తర్వులు యిచ్చినారు.

భూ సేకరణ చట్టములోని సెక్షను 1 (సి) క్రింద సబ్-కలెక్టరు బోధన్ గారికి వదలిన చట్టము సెక్షన్ 5(ఎ) క్రింద తగిన కార్యము అను చేయుటకు కూడ అధికారములు గవర్నమెంటుగారు ఇచ్చి మరియు సదరు చట్టము 17(4)సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారములేకుండ తుభూసేకరణ పని జరుగుట అయినవిద్యుత్ సదరు చట్టము యొక్క 5(ఎ) నిబంధనలు తుభూసేకరణకు వర్తించబడవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటుగారు అదేశించినారు.

పెద్దూలు

జిల్లా: విజామాబాదు మండలము : జక్కల్ గ్రామము, లింగంపల్లి & సాపర్‌గావ్

సర్వే నెం.	భూమి వివరణ	పట్టాదారు/ అనుభవదారు	విస్తీర్ణము ఎ.గుం.	పాగు పడిన
		సాపర్‌గావ్ గ్రామము		
అస్మి.				
11/2	పట్టాదారు	గంగారం వ. రాంజీ	2-39	పాగు
12/2	అనుభవ	బాల్‌కిష్టాప్ప వ. ఈరప్ప	1-10	"
13/2	దాత "	1) పీరాజీ వ. రాజు	3-32	ఒకపింతపెట్టు
		2) శ్రీ విజాపరావు వ. మస్నాప్ప		
		3) తండ్రకాంత్ వ. శేషరావు		
		4) సూర్యకాంత్ వ. శేషరావు		పాగు
14	" "	లింరావు, వ. శేషరావు	24-00	2మూడిపెట్టు 1 పింతపెట్టు
15/2	"	లింరావు, వ. శేషరావు	7-18	పాగు
17/1/2	"	1) జాగిరెడ్డి, వ. ఈశ్వరెడ్డి	2-39	"
		2) మాధవరావు, వ. గుండెరావు		
		3) హన్మంరెడ్డి, వ. లింగారెడ్డి		
17/2/1	"	హన్మరెడ్డి, వ. లింగారెడ్డి	16-05	"
18/2	" "	పుండలీక్, వ. హుల్లప్ప	14-37	"
			ఎ. 73-20	
		లింగంపల్లి గ్రామము		
49/2	అస్మి. పట్టాదారు	మస్నా, వ. గంగ్య	12-14	పాగు
		2) పిట్టు, వ. గంగ్య		
		3) నందిరి, వ. గంగ్య		
		4) పెంట్య, వ. హన్మంతు		
		5) మస్నా, వ. హన్మంతు		
		అనుభవదారు		
		1) మస్నా, వ. హన్మంతు		
		2) పెంట్య, వ. హన్మంతు		
		3) మస్నా, వ. గంగ్య		
		పట్టాదారు		
50	"	1) హన్మంతపురి, వ. రతన్‌పురి	15-00	పాగు
		2) గణేశ్‌పురి, వ. నర్సింగ్‌పురి		
		అనుభవదారు		
		1) శంకర్‌పురి, వ. హన్మంతపురి		
		2) నర్సింగపురి, వ. గణేశ్‌పురి		
		3) డి గంగర్‌పురి -రిటో-		
51/2	"	-రిటో-	2-39	"
52/2	"	1) సంత్య, వ. బాబ్య	1-29	"
		2) బాబ్య, వ. జాగ్య		
			ఎ. 33-02 గుం.	
			మొత్తం రకపు ఎ. 106-22 గుం.	

(సం) ఎం. డి. ఇక్రముద్దీన్ వహాజ్,
ఎక్స్‌అఫిషియో డిప్యూటీ సెక్రటరీ, అం. ప్రభుత్వం.

తెలుగు సమాచారం CIPR No. 1761/Ad-I/C2/86

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒడులేయని యొనరించిన నరవర యత్నియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ జయనామ సం. వైశాఖ మాస బ. త్రయోదశి : గురువారం
1986 వ సం. జూన్ 5 : గురువారం బ. త్రయోదశి : వ. 2-28. భరణి : వ. 2-18 వర్జ్యం : రా. 3-50 మొదలు.

1986వ సం. జూన్ 6 : శుక్రవారం బ. చతుర్దశి : పా. 4-59. కృత్తిక : పా. 5-23. శేష వర్జ్యం : 5-39 వరకు.

శ్రీ జయనామ సం. వైశాఖ మాస బ. త్రయోదశి 5-6-1986 గురువారం

చల్లారిన పొంగు

—*—

శ్రీ రాజీవ్ గాంధీమీద తిరుగుబాటుగా కనిపించిన పొంగు చివరికి హఠాత్తుగా చల్లారిపోయినట్లు తోస్తుంది కొన్ని వార్తలలో ఈ వ్యవహారం ప్రముఖంగా కనిపించినా అది గణనీయమయిన మార్పులకి దారితీస్తుందని ఎక్కువమంది అనుకుని ఉండరు. అసలు శ్రీ త్రిపాఠి బాధ ఏమిటి? ఆయన కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్నారు స్వాతంత్ర్యం రాకముందు మాట ఏమోకాని ఆ తరువాతికాలంలో ఆయన సిద్ధాంతాల కోపం పెద్ద త్యాగాలు చేసినవాడుగా పేరు పొందలేదు పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిష్క్రమణ అనంతరం శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసుపార్టీ నాయకత్వంకోసం చేసిన ప్రయత్నాలలో శ్రీ త్రిపాఠి ఆమెవయిపే ఉన్నారు; అంటే ఆమె నమ్మిన బంట్లలో ఒకరుగా ఆయనని లెక్కించవచ్చునన్నమాట. ఢీనికి ఆయన శ్రీ రాజీవ్ గాంధీకి చేసిన ఫిర్యాదులకి సంబంధంఏమిటి? కాంగ్రెసుపార్టీలో తమబలాన్ని పెంచుకోవటానికి పండిత జవహర్‌లాల్‌నెహ్రూ కాని, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీ కాని, అనుసరించిన ఉపాయాలు లేదా ఎత్తులు అన్నీ ఇతరులకి ఆదర్శాలుగా ఉంటాయని అనటానికి వీలులేదు. పండితనెహ్రూ కాంగ్రెసుపార్టీకి నాయకులుగా ఉన్నకాలంలో కనీసం కొన్ని నిబంధనలు అనదగిన వాటినయినా పాటించే వారు. శ్రీమతి ఇందిరాగాంధీ (కీ శే కామరాజనాడారుఅన్నట్లు) అధికారంలో ఉండటమే తమ కార్యక్రమంగా భావించారన వచ్చు. శ్రీ కమలాపతి త్రిపాఠి వంటివారు ఆమెని అనుసరిస్తూ వచ్చారు. శ్రీ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ఆయన లేదా ఆయన తాలూకువారు తమకి తగిన పదవులు రాలేదని భావిస్తూ ఉండి ఉండాలి. కొన్ని పత్రికలలో పడిన వార్తల ప్రకారం శ్రీ త్రిపాఠి కొన్ని కోరికలు కోరారుట - రాజ్యసభ సభ్యత్వం కొనసాగింపు, తమకుమారుడికి, కోడలుకి పదవులూ కావాలని ఆయన అన్నారుట. ఆయన కోరికలని అన్నిటిని మన్నించటానికి శ్రీ రాజీవ్ గాంధీ అంగీకరించలేదుట అందుకనే శ్రీ త్రిపాఠి ధ్వజం ఎత్తారన్నమాట

లోక్‌సభలో అంతబలం ఉన్న శ్రీ రాజీవ్ గాంధీ తమకి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తే తిరుగుబాటు చేసిన వారి మీద (కనీసం చేసినట్లు కనిపించినవారిమీద) ఎందుకు గట్టిచర్యలు తీసుకోలేదు? ఆయన నాయకత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ కాంగ్రెసు కార్యవర్గ సంఘంవారు తీర్మానంచేశారు శ్రీ త్రిపాఠి మండలిసున్నారని తోచేవిధంగూడా ఉన్నది ఈతీర్మానం అయితే, ఈ తీర్మానం అంత సేరుగా ఆయనిని ఖండించలేదు శ్రీ త్రిపాఠి సయితం తాము తప్పుచేసినట్లు ఒప్పుకున్నారని పించే ప్రకటన చెయ్యలేదు అసలు రాజీలు ఏవి జరిగినా తెరవెనక జరిగినట్లే ఊహించాలి భారతదేశం రాజకీయాలు ఉత్తరప్రదేశ్ రాజకీయాలనే అనుసరిస్తూ ఉంటాయని కొందరు చెనుత్కరిస్తూ ఉంటారు ఆ రాష్ట్రంలో బలం తగ్గినవారికి ప్రధానమంత్రి పదవిలో కొనసాగటం కష్టం అని వీరి అభిప్రాయం శ్రీ రాజీవ్ గాంధీకి ఈరకం వ్యాఖ్యలు నమ్మదగినవిగా కనిపించి ఉండవచ్చు తూర్పు ఉత్తరప్రదేశ్‌లో ఒకవర్గం వారి తిరుగుబాటు రావటం ఆయనకి ఒక అపాయంగా తోచినా ఆశ్చర్యంలేదు. కాంగ్రెసు ఉద్యమం భారతియులమేలుని ఎన్నో విధాలుగా కోరిన ఉద్యమమే నేడు బలహీనవర్గాలవారుగా వర్ణించబడేవారి శ్రేయస్సుని కోరినవారు పండిత జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, వారి అనుచరులూ మాత్రమే కాదు బలహీనవర్గాల పేరుచెప్పి రాజకీయ ప్రచారం చేసుకుని గెలిచినవారు అనుసరించిన విధానాలు ఎన్నో ఆ ప్రచారానికే విరుద్ధంగా ఉండేవి కొన్ని విధానాలు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో కాంగ్రెసుపార్టీ ఉనికికే ప్రమాదం తెచ్చాయని కూడా అనకతప్పటంలేదు. పంజాబు, అస్సామ్ రాష్ట్రాలలో పయితం కాంగ్రెసుపార్టీ బాగా దెబ్బతిన్నదని అనిపిస్తుంది. అన్నిటికీ సుమారు ఒకటిన్నర సంవత్సరంకింద ప్రధానమంత్రి అయిన శ్రీ రాజీవ్ గాంధీ అనుసరిస్తున్న విధానాలే కారణం అనటంవాస్తవిక దృష్టిని నిరూపించదు.

మన పరిసరాలు-పరిస్థితులు

మన దేశ జనాభా అధికంగా పెరిగిపోతోందని. పెరుగుతున్న జనాభాకు కావలసిన ఆహారము, నీరు, గుడ్డలు, గృహాలు ఏర్పాటు చేసుకోలేకపోతున్నామని మనమందరము భావిస్తున్నాము. అయితే మన చుట్టూవుండే నేల గాలి, నీరు అడవులు మొదలయిన వాటిని గురించి పట్టించుకోవడమే లేదు. ఈ పరిసరాలు శుభ్రంగా వుంచేనే మానవుని మనుగడ సులభ సాధ్యమవుతుంది.

1980వ సంవత్సరము నుండి మన దేశంలో పరిసరాలపై కొంత వరకు శాస్త్రజ్ఞులు దృష్టిస్తూ వున్నారు. పరిసరాలకు, మానవుని మనుగడకు ఎంతో సంబంధముంది. ఈ సంబంధము ఏమాత్రము మారినా మానవ జాతి నశిస్తుంది. రెండు మూడు సంవత్సరాల నుండి స్వచ్ఛంద సేవా సంస్థలు. కేంద్ర ప్రభుత్వము ఈ పరిసరాల పరిరక్షణకై శ్రద్ధవహిస్తూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడిప్పుడే ఈ విషయాన్ని పట్టించుకొని వరయిన చట్టాలు తయారు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

మన దేశంలో పరిసరాల పరిస్థితులు గమనిద్దాము. ఇందులో నేల ప్రథమం. గడచిన పదిసంవత్సరాల్లో దాదాపు 40 మిలియన్ల హెక్టారుల నేల పరదలకు గురయింది. అమితంగా కృత్రిమ ఎరువులు వాడటం వల్ల నేల ముందుకాలంలో నిస్సారంగా తయారైపోతుంది. పైగా నేలలో సూక్ష్మ మూలకాలు తగ్గిపోవడంతో మొక్కలలో రకరకాల మార్పులు జరిగి పంట దిగుబడి తగ్గిపోతున్నది.

మనకు లభ్యమయ్యే నీటిని పరిశీలిస్తే దాదాపు 60శాతము కలుషితపు నీరే. గంగానది నీరు అధికంగా కలుషితం కావడంతో దీన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టాడు. ఢిల్లీ నగరం నుండి వచ్చే మురికి నీరు యమునా నదిలో కలియడంవల్ల ఆ నీరు ఎంతో కలుషితంగా తయారవుతోంది. హుగ్లీనది కలుషితం కావడం వల్ల చేపలసంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. భద్రావతి పట్టణంలో వుండే ఫ్యాక్టరీలనుండి విడుదలయ్యే మలిన పదార్థాలు భద్రానదిలో కలియడం వలన చేపలు చనిపోవడం, మిగతా ప్రాణికోటిలో జీవరసాయిక చర్యలు స్థంభించి పోవడం జరుగుతున్నాయి. తమిళనాడులో ఫాక్టరీల నుండి విడుదలయ్యే మలిన పదార్థాలు కావేరీ నదిలో కలియడం వల్ల, ముఖ్యంగా చర్మశుద్ధి కర్మాగారాల వల్ల నీటిరంగు మారడం, చేపలు చనిపోవడం సంభవిస్తున్నాయి కేరళ రాష్ట్రంలో ప్రవహించే పెరియారు నదిలోని కాలుష్యం వల్ల అక్కడి ప్రజలు ఎన్నో వ్యాధులకు గురి అవుతున్నారు. మహారాష్ట్రలోని కాలానది కాలుష్యం వల్ల ఆ నీటిని వాడే ప్రజలు కండరాల బలహీనత, శక్తిహీనత, వినికిడి సమస్య చూపుసన్గ్గా కానరాక పోవడం, తిమ్మిరి లాంటి జబ్బులకు లోనవుతున్నారు. దీన్ని బొంబాయి "మినమాతా" అనిపిలుస్తారు.

మన దేశంలో దాదాపు 75 మిలియన్ల హెక్టారుల అడవులున్నాయని అంచనా అయితే ఇందులో కేవలం 30 మిలియన్ల హెక్టారులలోమాత్రమే చెప్పుకోతగ్గ అడవులున్నాయి. దేశ వైశాల్యంలో అడవులు 23 శాతం మాత్రమే ఆక్రమిస్తున్నాయి. కనీసం 33 శాతం వైశాల్యం అడవుల చేత కప్పబడి వుండడం మంచిదని శాస్త్రజ్ఞుల సలహా, ప్రతి సంవత్సరం ఒక మిలియను హెక్టారుల అడవులను కొట్టి వేస్తున్నారు. పోడు వ్యవసాయపద్ధతి వల్ల గిరిజనులు అడవులలో పంటలు పండించుకోవడానికి చెట్లను నరికివేస్తున్నారు. ఈ విధంగా అడవులను నాశనం జేస్తే కొద్ది కాలంలోనే మనకు దట్టమైన అరణ్యాలు కనపడవు.

పెద్ద పెద్ద పట్టణాలలో దూళి, సల్ఫర్ డై ఆక్సైడ్ వాయువు పరిమితిని మించి గాలిలో వుండట. గాలి కలుషితము భారతదేశములో రోజురోజుకు ఎక్కువైపోతూ వుంది. పరిశ్రమలో వాడే యిందనం ఎక్కువ కావడంవల్ల కార్బన్ డై ఆక్సైడ్ గాలిలోకి ఎక్కువగా విడుదలఅవుతూ వున్నది. పాశ్చాత్యదేశాలలో గాలి కలుషితము తగ్గుతూవుంటే మన దేశంలో యిది ఎక్కువవుతూ వుంది.

గాలి కలుషితం వల్ల శ్వాసకోశ సంబంధమైన జబ్బులు ఎక్కువవుతూ వున్నవి. చర్మరోగాలు, రక్తహీనత, కండ్ల వ్యాధులు. ఈ ప్రాంతంలో నివశించే ప్రజలలో ప్రబలుతున్నవి. బొంబాయినగరం మనదేశంలో కలుషిత గాలి వుండడంలో ప్రథమస్థానం వహిస్తుంది. దాని తరువాత ఢిల్లీ, కలకత్తా నగరాలు. మద్రాసు ఇందులో కొంత మెరుగేనని పిస్తుంది.

మొక్కలపై కూడా ఈ కలుషిత గాలిదాని ప్రభావాన్ని చూపుతూవుంది.

గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ శాతం ఎక్కువ అవడం వలన ఉష్ణోగ్రత హెచ్చిపోతుంది. దానివల్ల జీవరాసులు మనుగడకు ఇబ్బంది ఏర్పడవచ్చు. నేల నుండి నీరు ఎక్కువగా ఆవిరి అవుతుంది. దానివల్ల వ్యవసాయము లాభదాయకం గానూ, నులభంగానూ ఉండదు.

ప్రపంచంలో ఎక్కువ శబ్దము చేసే నగరం మనమే. మనదేశంలోని మహానగరాలలో శబ్దకాలుష్యం గణనీయంగా వుంది. 90 డెసిబెల్సు హద్దుమించి ఈ శబ్దకాలుష్యం వుందని, దీనివల్ల ఇక్కడి ప్రజలు చెవిటివారవుతారని శాస్త్రజ్ఞుల అంచనా. అంతేగాక నాడీమండలసంబంధవ్యాధులు, జీర్ణకోశవ్యాధులు రావడానికి ఈ శబ్దకాలుష్యం కారణమవుతుందట.

వన్యప్రాణుల విషయం గమనిద్దాము. మనదేశం వన్యప్రాణుల విషయంలో ఎంతో ముందంజ వేసింది. దాదాపు 5 శాతం ప్రపంచ జంతువులు మన దేశంలో వున్నాయి. అయితే వీటికి కావలసిన రక్షణ, అభయారణ్యాలు లేవు. అందువల్లనే ఎన్నో ప్రాణులు నశిస్తున్నాయి.

పరిసరాలను ఇంకా దిగజార్చడానికి డ్యాముల నిర్మాణము, పట్టణీకరణము తోడ్పడుతూ వున్నాయి. డ్యాముల నిర్మాణమువల్ల అడవుల కొట్టివేయడం జరుగుతూ వుంది. రిజర్వాయరులో నీటిని నింపడంవల్ల నేలలోవున్న కాల్షియం పైకి రావడం జరుగుతూ వుంది. ఈ కాల్షియం కలిసిన నీరు ప్రజలు త్రాగడం వలన ఎముకలు మెత్తపడి పోయే జబ్బు కలుగుతూ వుంది. నీరు నిలకడగా వుండడం వల్ల దోమలు ఎక్కువై మలేరియా, బోదకాలువంటివ్యాధులు వ్యాపిస్తూ వున్నాయి. పట్టణీకరణ వల్ల ప్రజలు ఒకే చోట ఎక్కువగా చేరడంవల్ల మంచిగాలి, నీరు లభ్యం కావడంలేదు.

1972లో స్టాక్‌హోం సమావేశం జరుపాక ఐక్యరాజ్య సమితి పర్యావరణ తమ దేశాలలో పరిసరాలను పరిరక్షించు కోవాలని ఎన్నో చట్టాలను ప్రవేశ పెట్టింది. మన దేశంలోకూడా ఎన్నోచట్టాలున్నాయి. కానీ వాటి అమలు సరిగా జరగడం లేదు. కేంద్రంలో ప్రత్యేక పరిసరాలు-అడవులు అనే శాఖను ఏర్పాటు చేసి ఒక యంత్రాంగాన్ని నియమించాడు. అదే విధంగా పాలా రాష్ట్రాలలో పరిసరాలశాఖను నెలకొల్పినాడు.

పరిసరాల సమతుల్యత చెడకుండా ప్రకృతి సంపద తగ్గకుండా వుండాలంటే ప్రభుత్వము, ప్రజలు కొన్ని తర్యలు తీసుకోవాలి. ఇందులో ఇందనాలు వినియోగించే జనాభా పెరుగుదల నరికట్టడం. వ్యవసాయరంగమును అభివృద్ధి పరిచి సంగజ ఎరువులను వాడి పంటల దిగుబడి ఎక్కువ చేయాలి. సహజ వనరులయిన నీరు, అడవులు, ఇంధనము, మానెలను తగిన మోతాదులో వాడి వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవాలి, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలను, మురికిపదార్థాలను శుద్ధిచేసి మరల వాడటానికి వీలు కలుగ చేసుకోవాలి. ప్రకృతి ప్రసాదిస్తున్న రకరకాల రూపాలలో వుండే శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

ప్రభుత్వము విధిగా స్వచ్ఛంద సేవాసంస్థలకు ఈ కార్యక్రమాన్ని అప్పగిస్తే సత్ఫలితాలు లభిస్తాయి. మన దేశంలో ప్రకృతి సంపద చెక్కుచెదరకుండా వుండడమే కాక ప్రజా జీవితము సాఫీగా, ప్రశాంతంగా గడచిపోతుంది.

డా. రాయసం రత్నస్వామి

(జూన్ 5న పరిసరాల పరిరక్షణ దినోత్సవం ప్రపంచం అంతటా జరుగుతోంది.)

లేఖలు

రద్దీ

అయ్యా, మండపేట గ్రామములో బస్ రద్దీ ఎక్కువ, ఎండకాలము వస్తే పరిస్థితి చాలా బాగుంటుంది. వర్షాకాలం వస్తే పరిస్థితి చోటులేదు. పరిస్థితి బస్ స్టేషన్ లేదు. బస్‌స్టాండులో దొంగల బెడద ఎక్కువయిపోయినదితరచూదొంగతనాలు జరుగుతున్నాయి. పరిస్థితిబస్ స్టేషన్‌లేక ప్రజలు నానా ఇబ్బందులుపడుచున్నారు.

అబ్దుల్ హమీద్ హుస్సేన్ ఆలీ, 2-186, మండపేట-533308.

మనవి

అయ్యా, ఇటీవల "నగ్నంగా పంపోగిస్తే దెయ్యం పడుతుందా?" అనే శీర్షికతో ప్రచురింపబడిన లేఖలను చూచి ఈ ఉత్తరము వ్రాయవలసి వచ్చింది. ముందుగా సంపాదకులవారికి ముఖ్య మనవి. ఇటువంటి-విషయములతోకూడిన ఉత్తరముల ప్రచురణకు సాధ్యమైనంత వరకు అవకాశమీయరాదని కోరుచున్నాను. సెక్సుతోను హింసతోను నేటి సినిమాలు సమాజాన్ని పతనం చేస్తున్నాయి. దినపత్రికలు కూడా ఇటువంటి విషయాలకు ప్రాధాన్యత ఇస్తే అగ్నిలో ఆజ్యం పోసినట్లవుతుంది.

అసలు విషయాన్ని పరిశీలిద్దాం. సృష్టిలో మానవునికి మిగిలిన ప్రాణికోటికి ఎంతో వ్యత్యాసం ఉంది. సంభోగ విషయంలో మానవునికి తప్ప మిగిలిన అన్ని జీవులకు ఒకనిర్దిష్టమైన ధర్మము, ఋతువు ఉన్నవి. అయా జీవులు సంగమ విషయంలో వాటిని పాటిస్తున్నవి. అందుచే వాటి సంతతిలో పాపాలు లేవని మనకు ఏమీ లోపం కనబడదు. మానవులకు పగటి సమయమున రతి నిషేధింపబడినది దీనికి కారణం సహేతుకంగా తెలియజేస్తే అర్థం చేసుకొనేవారు తక్కువ కనుక మన దాగుకోరి పెద్దలు దాన్ని ఒక అభాసంగా పాటించమన్నారు. ఈ రోజులలో గోడలపైన అంటించే సినిమా బొమ్మలు, తెరపైన దృశ్యములు పెద్దలకే మనోవికారాన్ని కలుగజేస్తున్నవి. అటువంటి బొమ్మలకే అంతశక్తి వున్నప్పుడు సజీవమైన నగ్న స్త్రీ సౌందర్యము వర్ణనాతీతముగదా? దిగంబర స్త్రీని చూస్తే విరక్తి కలుగుతుందని కొందరంటారు. అది పట్టిమాట. వైరాగ్య దృష్టిలో చూసిన వ్యక్తికి మాత్రమే అది వర్తిస్తుందిగాని సాధారణ మానవునికి కాదు. దేవికయినా తృప్తి ఉంటుందేమోకాని ఇంద్రియసుఖమునకు తృప్తిలేదు. మానవులలో ఈ కామ ప్రవృత్తి అరికట్టి తద్వారా వారిబలము, ఆయువు రక్షించు నిమిత్తము ఈ నగ్న సంభోగము నిషేధింపబడినది. దేవాలయములపై మలచబడిన నగ్నశిల్పముల విషయం వేరు. బౌద్ధమతము ప్రాబల్యంగా ఉన్నకాలంలో అందరూ సన్యాసులు కాకుండా సంసార సుఖములను గుర్తు చేయుటకు. అనాటి స్తూపములచే అట్టిశిల్పములు మలచబడినవిగ అదే ఆచారాన్ని తరువాత శిల్పులు పాటించారు. నేడు వాటి అవసరములేదు

వేదుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు. ప్రభుత్వఉన్నతపాఠశాల, గోనన్నపాలెం. (పశ్చిమగోదావరి)

మొండి తనమా?

అయ్యా. 5-6-86 వ తేదీన జరుగబోయే "తెలుగుగంగ" వివాదమై ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశమునకు తానుహాజరగుట లేదనియూ, కేంద్రం గట్టిగా పట్టబడితే బారీ నీటి పారుదల శాఖామంత్రిని పంపుతామని ఇది తెలుగు ప్రభుత్వ సమస్యే కాని అంతర్రాష్ట్ర సమస్య కాదని ఒక వేళ ప్రధానమంత్రి స్వయంగా ఆహ్వానిస్తే వెళతామని మన ముఖ్యమంత్రి శ్రీ రామారావు అనడం వలన మన రాష్ట్రానికి ఇటువంటి ప్రాజెక్టులు ఎందుకు త్వరగా అమోదం లభించుట లేదో ఇపుడు పూర్తిగా అవగాహన అవుతుంది. ప్రధాన మంత్రి ఆహ్వానిస్తే తెలుగుగంగ వివాదం అంతర్రాష్ట్ర సమస్య అవుతుందా? అపుడు ముఖ్య మంత్రిగా ఆయన హాజరవుతారా? ప్రధానమంత్రి ఆహ్వానాన్ని తప్పించుకోలేమన్నారు. అంటే తప్పదు కదా? అన్నాడు. కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తే వెళ్ళకక్కర లేదా? అంటే తనంతటే వారిని ప్రధాన మంత్రి పిలవాలా? ఇది మొండితనమా? లేక అహంభావమా? అంతుబట్టడం లేదు. ఈ సమస్య ముఖ్యమంత్రి ఒక్కరిది కాదని, ఆయన అడుగోట్ల మందికి ప్రతినిధి మాత్రమేనని, ఆ ప్రతినిధిత్వం కాళ్ళపంకాదని ప్రజలయొక్క అభీష్టమును కాలరాచే హక్కు ముఖ్యమంత్రికి లేదని తెలుసుకుని మొండితనాన్ని వదలి కార్యోన్ముఖులు కావలసినదిగా కోరుచున్నాను.

విష్ణుభొట్ల శివనాగరాజవాణిశ్రీ, గౌతమీ నగర్, కొవ్వూరు.

నా. వి. వారు మొత్తం చెల్లించాలి

అయ్యా, మాది ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీ వ్యాపారం. 1979 నుంచి నాగార్జున విశ్వవిద్యాలయంవారు మాద్వారా పత్రికలకి ప్రకటనలు విడుదలచేస్తున్నారు. వీరు సకాలంలో మా బిల్లులు చెల్లించక పోవటంచేత దినపత్రికలవారు మేమే చెల్లించాలని అంటున్నారు, నా. వి. వద్దనుంచి మాకు ఈ విధంగా మేము చెల్లించడం చేత రు 4023-50 రావాలి. దీనిపై రిమైండరు పంపి, రిటర్నుగా మాకు రావలసిన మొత్తం ఇప్పించవలసినదిగా కోరాము. నా.వి వారు ఏదోఒక కారణంచెప్పి ఇంతదాకా మా సొమ్ము ఇవ్వడంలేదు. మొత్తం చిన్నదేకాని నా. వి. వంటి సంస్థ ఈ విధంగా వ్యవహరించటం శోచనీయం. ఈ విషయం అందరికీ తెలియాలని మీకు లేఖరాస్తున్నాము.

రాజామోహన్, మేనేజింగ్ పార్టనర్ సువర్ణ ఎడ్వర్టయిజింగ్ కన్సల్టెంట్స్, విజయవాడ-520003

హితుడు

హితుడు పుడతాడు
అగణిత బిందువుల్లో
అణి ముత్యంలా
ఉపయుక్తుడవుతాడు
నిస్వార్థ మందాకిని
క్షితి సారోదకములా
పరులకు వెలిగిస్తాడు
తాను కరుగుతు
కాలుతు క్రొవ్వొత్తిలా
మెదలు తుంటాడు
యెదలో నెల్లప్పుడు
క్షితితో, మెరిసేతారకలా

- పూట్ల శ్రీ

దినఫలం

5-6-1986 గురువారం శక॥ సం॥ 1908 జ్యేష్ఠం-15

మేషం: దైవారాధనకు అవకాశ మేర్పడుతుంది. వ్యాపారం బాగా సాగిపోతుంది. మంచి లాభదాయకమైన దినం, ఉత్తరాల మూలాన సద్వివరాలు గ్రహిస్తారు.

వృషభం: అవకాశవాదులు, స్తోత్ర పాఠకులను దుంటికి రానీయకండి. అందుమూలాన మీకు మేలు చేకూడుటకు బదులు కీడు జరుగుతుంది

మిథునం: విద్యావిషయంగా పెంపు. రావలసినడబ్బు అందటం, ఉద్యోగరీత్యా పదవకాశాలు లభ్యం కాగలవు, అనుకోకుండా ధనదాయం చేకూడుట నిశ్చయం.

కర్కాటకం: సాధారణంగా రావలసిన దానికన్నా, అధికంగా పైకం లభ్యం కాగలదు. ఒకానొక వ్యవహారం సులభంగా నెరవేరగలదు.

సింహం: రాజకీయంగా ఏ మాత్రం మేలుగాదని ఎరిగి ప్రయత్నించటం మానుకోండి. చాల మంది ఆరోగ్యరీత్యా జాగ్రత్త వహించవలసిన అగత్యమున్నది.

కన్య: అవసరాలకు ద్రవ్యం అందుతుంది. విద్యావిషయంగా మీరు గావించే యత్నాలు సానుకూలం కాగలవు. అప్పులు వసూలవుతాయి, చేతిలో డబ్బు అడుతుంది.

తుల: అవసరాలు తీర్చుకోవాలంటే, గట్టిగా యత్నించాలి. చాలమందికి ఆరోగ్యలోపం కలిపించవచ్చు. అధికోష్ణ, రక్తపుపోటు యిందులకు కారణం కావచ్చు.

వృశ్చికం: దీర్ఘ వ్యాధుల వాడు జాగ్రత్త పడవలసిన అగత్యమున్నది. చాలా విలువగల వస్తువులు సేకరించుకో గలుగుతారు. విరోధి వర్గాన్ని ఒకకంట గమనించుట అవసరం.

ధనుస్సు: ఒకానొక విషయంలో, ఎంతో కాలంగా కలిపించని తృప్తి ఆనందం ఈ దినం చేకూడుతుంది. వృత్తిరీత్యా అభివృద్ధి కరమైన దినమే. గ్రహించాలి.

మకరం: పాటివారిలో పెద్ద పేరు తెచ్చుకుంటారు. సంఘంలో పేరు ప్రతిష్టలు అధికమవుతాయి. సాధు సజ్జన గోష్ఠికి అవకాశం, స్వల్పాదాయానికి అవకాశం గల దినం.

కుంభం: మీవృత్తి యందు చెప్పదగిన అభివృద్ధి. మీ ఆలోచనలు ఫలించటం, ఆదాయమందు పెంపు లభ్యం కావటం, వ్యాపార సామాన్లు సేకరించుకొను అవకాశం గల దినమే.

మీనం: సర్వవిధాలా అనుకూల దినం, ప్రయాణసన్నాహాలు కొనసాగుతాయి. సాంఘికంగా మీకు మంది పేరుప్రతిష్టలు అమడుతాయి. వాహనం సంపాదించుకునే అవకాశం కొందరకు చెప్పవచ్చు.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

(గతసంచిక తరువాయి)

6 బాదపడకు క్రిష్ణా! జీవితంలో ఆవేశంలో చేసిన పొరపాటు పరిణామం ఇంత తీవ్రమవని ఇప్పుడు తెలిసింది మనకులు కలవని మనుగడ దుర్లభం. డోంట్ వర్రీ. మైగ్రి టు మీట్ ఎగైన్ అండ్ ఎనీ ప్లేస్." అని కాడు స్టార్టు చేశాడు.

నీళ్లు నిండిన కళ్ళతో అలాగే వుండిపోయాడు కొద్దిసేపుపాటు రామకృష్ణ. మరోగంట తర్వాత బయటకు వచ్చింది వత్య.

అంతవరకు దిగులుగా అక్కడేకూర్చున్న కాంతి వంతోవంగా తల్లి దగ్గరకు వచ్చింది.

"అవలు నీ జీవితం ఇలా అవటానికి?"_ అని చేతుల్లో ముఖం దాచుకున్నాడు రామకృష్ణ.

వస్తున్న కన్నీటిని బలవంతాన నిగ్రహించుకుని "పెళ్ళింట్లో కన్నీళ్ళు శుభం కాదు. వాకేమయిందిప్పుడు. బాగానే వున్నామగా, జరగవలసిన పనులన్నీ అయ్యాయి. కిందికి పద" అంది తమ వెదుకు.

"తన మొండితనం తప్ప చెప్పింది ఏనాడు విన్నించుకుంది కనుక" జయమ్మ గాడు తనలో తనే గొణుక్కుంది.

మళ్ళీ హడావుడి మొదలయింది.

పెళ్ళివాడు రాగానే ఎదుట పెళ్ళి వాళ్ళని రిసీవ్ చేసుకోవటం. దగ్గరుండి కావలసిన ఏర్పాట్లు చేయించటం, వచ్చే అతిథులను రిసీవ్ చేసుకోవటంలో బాగా బిజీగావుంది వత్య.

కొద్ది గంటల ముందు జరిగిన సంఘటన జాలూకు భావాలు మచ్చుకయినా లేవు ఆమె ముఖంలో.

పెళ్ళి వేడుకలు మొదలయినాయి.

వధూవరుల మధ్య పల్చటి తెర.

కూతురి పెళ్ళి వేడుకలు తదేకంగా వరిశీలిస్తున్న ఆవిడ మనకు ఒక్కసారిగా వెనక్కు వెళ్ళింది.

★ ★ ★

అమ్మా! ఆకలి దంచేస్తుంది. టిఫెన్ రడేనా? బిగ్గరగా అరుస్తూనే ఇంట్లోకి అడుగుపెట్టింది వత్య.

"వీధిలోకి తెమ్మన్నావా ఏమిటీ. ముందు కాళ్ళు కడుక్కుని రా" అంది వంటగదిలోంచి పమాదానంగా జయలక్ష్మి.

పుస్తకాలు తన గదిలో నుంచుంటూనే ఏదేని బాత్‌రూమ్ వైపు నడిచింది.

ఘుమఘుమ లాడుతున్న ఉల్లిపాయల వాసన ముక్కుకు తగిలి అబ్బా అమ్మ ఎకోడీలు చేస్తోంది కాబోలు అని త్వరగా కాళ్లు కడుక్కుని వంటగదిలో కి అడుగు పెట్టబోతున్న సత్య కళ్ళను నమ్మలేనట్లుగా ఎదుటగా రామకృష్ణ ఓడు నవ్వుతో చూస్తున్నాడు

అయ్! క్రిష్ణమామయ్యా నువ్వెప్పుడు వచ్చావు? అంది ఆనందంతో చిన్న కేక పెడుతూ.

"కాస్త నెమ్మదిగా మాట్లాడకూడదటే. నువ్వు కాలేజీ నుంచి వచ్చినట్లుగా చుట్టుపక్కల వాళ్ళందరికి తెలియవలసిందే కదా." అంది జయలక్ష్మి వేగిన పకోడీలు పళ్ళెంలో వేస్తూ.

"అబ్బా నువ్వాగమ్మా ఎప్పుడూ అలాగే అంటావు." అని క్రిష్ణ వైపు తిరిగి "అవును అసలు నీతో మాట్లాడకూడదు అనుకున్నామ. నీమీద చాలా కోపంవచ్చింది తెల్సునా? అంది చిరుకోపంగా చూస్తు.

(ఇంకావుంది)

ఉత్తరకాండ

-యమిళిల పద్మకుమారి

17వ సర్గ

అథరాజన్! మహాబాహుః విచరన్ స మహీతలే
హిమవద్వన మాసాద్య పరిదక్రామ రావణః 1

రామా! తరువాత రాక్షసరాజు పుడమిపై తిరుగుతూ క్రమంగా హిమగిరి దరినున్న వనానికి వెళ్లాడు.

తత్రాపశ్యత్సుతాం కన్యాం కృష్ణాజిన జటాధరాం
అగ్నేన విధినా యుక్తాం దీప్యంతీం దేవతామివ 2

అక్కడ ఒక కన్యకను చూశాడు. కృష్ణాజినమును (నల్ల లేడితోలు) జడలనూ ధరించినది, అగ్నివిధితో (తపశ్చర్యతో) ఉన్నది. దేవకన్యలాగా భాసిస్తూన్నది ఆ కన్య.

పప్రచ్ఛ రూపసంపన్నాం కన్యాం తాం సుమహాప్రభాం
కామమోహపరీతాత్మా పప్రచ్ఛ ప్రహసన్నివ 3

అందచందాలు మూర్తీభవించినట్టున్నదై వియమనిష్ఠ గరిష్ఠమైఉన్న ఆ కన్యనుచూసి రావణుడు కామమోహితుడై నవ్వుతూ అడిగాడు.

(సశేషం)

"హరికీర్తనాచార్య అన్నమయ్య" తొలిపాట రికార్డింగ్ దృశ్యం

జంధ్యాల దర్శకత్వంలో "అన్నమయ్య" తొలిపాట రికార్డింగ్

అన్నమాచార్య 578వ జయంతి కోజన జంధ్యాల దర్శకత్వంలో శ్రీ శరణ చిత్రాలయం సంస్థ నిర్మింప బోతున్న "హరికీర్తనాచార్య అన్నమయ్య" పాట రికార్డింగ్‌తో ప్రారంభమైంది.

"హరి అవతార మితడె అన్నమయ్య" అంటూ పాడిన కీర్తనను పి. సుశీల పాడగా రికార్డ్ చేశారు. అన్నమయ్య మనమదుచిన్నన్న యీ కీర్తనను అన్నమయ్యను పొగుడుతూ వ్రాశారు.

"లాలిపాటవ్రాసినా, జోలపాటవ్రాసినా శృంగారు సంకీర్తన రచించినా, అధ్యాత్మిక కీర్తన రచించినా, దంపుళ్ళపాటలు వ్రాసినా, గొబ్బిళ్ళ పాటలు వ్రాసినా, శతశ్లాలు వలికినా, మత తత్వాలలో సమైక్యత ప్రబోధించినా అన్నిటా ఆ శ్రీహరే దర్శనమిస్తాడు" "బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మ మొక్కటే అందరికీ ఆ శ్రీహరే అంతరాత్మ" అంటాడు. పొగిడినా తెగిడినా ఆ శ్రీహరి గురించే ; అలా తన సర్వస్వాన్ని ఆ శ్రీహరి పదదరణా లకి అంకితం చేసిన పుణ్యపురుషుడు "అన్నమయ్య" చరిత్రకు జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు.

నీతా పస్మరాజు, అన్నపూర్ణ కలసి నిర్మిస్తున్న యీ చిత్రానికి బి. ఎ వి. కాండిల్య నిర్మాణ దక్షతను వహించుతుండగా సంగీతం రమేష్ నాయుడు, ఫోటోగ్రఫీ యస్. గోపాల్‌రెడ్డి.

తెలుగులో ప్రప్రథమ వాగ్గేయ కారుడిగా, వచన కవితా పితామహుడిగా, హరికీర్తనాచార్యుడిగా వాసికెక్కిన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య జీవిత చరిత్రను ఎంతో మంది నిర్మించాలని ప్రయత్నాలు జరపడం. ఆ ప్రయత్నాలు ప్రయత్నాలుగానే మిగిలిన పోయిన విషయం అందరికీ తెల్సిందే ; ఇటువంటి మహాపురుషుని జీవిత చరిత్రను చిత్ర రూపంగా నిర్మిస్తున్న శ్రీ శరణ చిత్రాలయం అధినేతలను - దర్శకులు శ్రీ జంధ్యాలను అభినందిద్దాం ।

—జి గన్

కొమ్మినేని దర్శకత్వంలో "తాతయ్య కంకణం"

శ్రీ ప్రభ ఆర్ట్స్ అనే నూతన చలన చిత్ర నిర్మాణసంస్థ కొమ్మినేని దర్శకత్వంలో "తాతయ్య కంకణం" అనే జానపద చిత్రాన్ని నిర్మించే పన్నాహాలు చేస్తూ ఎ.వి.యం ఆడియో రికార్డింగ్‌లో పూజ.. తొలిపాట రికార్డింగ్‌ను జరిపారు.

"గానం గంధర్వము... మానసోల్లాస మాధుర్యము

వైవల్యసాధన పోషానమూ/

అంటూ పానిన అత్రేయ గీతానికి స్వర బ్రహ్మమహాదేవన్ సంగీతంసమకూర్చగా యస్. పి. బాలసుబ్రహ్మణ్యం - వైశాలి పాడారు. జె.వి.సోమయాజులు- వసిలిపై యీ పాట చిత్రీకరణ జరుగుతుంది.

జూన్ 15నుంచి ప్రారంభం కాబోతున్న యీ చిత్రంలో నరసింహరాజు- సుజాత జంటగా జె. వి. సోమయాజులు, నాగేష్, జయమాలిని, అనూరాధ తదితరులు యితర ముఖ్య టూ మి కల్ని పోషించనున్నారు.

కర్నూలు అంజనేయులు సంభాషణలు సమకూర్చుతున్న యీ చిత్రానికి కె. వి. మహాదేవన్, హెచ్.యస్ వేణు, పి. వెంకటేశ్వరరావు, కందస్వామి, వత్తిపాటి శ్రీరామమూర్తి, కె. పి శర్మ సాంకేతికవర్గం. సహస్రార్జున - నున్న వెంకట్రామన్న; నిర్మాత-టి బ్రహ్మజీ రావు, వి. ప్రభాకరరావు. సమన్వయ- ఆర్. రామరాజు.

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

● వి. గీత- ఖండకు

1985 ఫిబ్రవరి 26 నుండి 1987 సెప్టెంబరు 14 వరకుగల రాహుదశా బుధాంతరంలో ఏదో ఒక ఉద్యోగం లభిస్తుంది. అవకాశ ఉన్నా సినిమాలలో రాణింపరు.

● ఎస్.జి వి. పాపారావు- వేళ్ళ చింతలగూడెం

1984 - 86 మధ్య విద్యాభంగం జరుగవచ్చు. సాధారణ విద్యనే ఆశించవచ్చు.

● కె ఎస్.జె. చక్రవర్తి- వేదపాలెం

గురుమహాదశ వరకు ఆయుర్దాయం వుంది.

● రావకొండ చంద్రశేఖరరావు- రాజమండ్రి

దశాశేషం బ్రాయలేదు. 1987తో శుక్రదశా గుర్వంతరం వస్తే అనాటి నుండి క్రమంగా శాంతి లభిస్తుంది.

● ఎ. పద్మజ- విజయవాడ

దశాశేషం- రాశిలో గురుడు బ్రాయ లేదు. గ్రహదోషాలున్నాయి. గురు- చంద్ర- శుక్ర- రాహువులకు జపం చేయిస్తే. 1987 నుండి శనిదశా గుర్వంతరం వస్తే వివాహం కావచ్చు.

● బి ఆర్ ఎం- నందిపట్నం

1985 జనవరి 24 నుండి 1987 నవంబరు 24 వరకు గల శుక్రమహాదశా బుధాంతరంలో కొన్ని కోరికలు నెరవేరుతాయి. రవి మహాదశలో తక్కిన కోరికలు తీరుతాయి.

● బి బి కృష్ణ మదిలీపట్నం

శుక్రదశా చంద్రాంతరంలో లేక శుక్రాంతరంలో మీ కోరికలు తీరుతాయి. ఈ సమయందాటితే బ్రయివేటు కాలేజీలోనే ఉద్యోగం సాగుతుంది

● బి. టి. జె. రామ్-చిలకలపూడి

1991 డిశంబరు 4 నుండి శుక్ర మహాదశార్థభం అనాటినుండి వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

● పి. బాషాభాష్-కోడుమూరు

బుధమహాదశ సుమారు 2004 వరకు ఉండవచ్చు. ఈ దశలో వైద్య వృత్తి సాధారణంగా సాగిపోతుంది.

● అడంబ సూర్యనారాయణమూర్తి భీమవరం.

మీరాసి కుంభమయితే ప్రస్తుతం బాగానే వుంది. మకరరాశి అయినా పరవా లేదు. ఇతర వివరాలు బ్రాయలేదు. జన్మ నక్షత్ర చరణమో-శతభిషమో మీరే నిర్ణయించుకోవాలి.

● పి. లింగనగౌడ్, బళ్ళారి.

లగ్నం వేయలేదు. గ్రహాలు కూడా పరిగాలేవు. ఈ రాశి నక్షత్రానుసారం 1986 జూన్ 14 నుండి మీ పరిస్థితిలో కొంత మార్పు వస్తుంది, ఏదో ఒక ఉద్యోగం రావచ్చు.

● డి. విజయగోపాల్-కాకినాడ.

1984-6-22న పుట్టిన జాతకురాలి నక్షత్రం రేవతి 3వ పాదం, "దా, అను అక్షరం అదిగా నామకరణంచేయవచ్చు.

ఉదా:- దామురేశ్వరి,

వైవజ్ఞరత్న

తొయ్యేటి భానుమూర్తి

గమనిక : తమకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపై వేసి గ్రహాలు, నక్షత్రం, గ్రహదశాశేషం జననకాల వివరాలు, మొదలయినవి వ్రాసి పత్రిక కూపనుతో పంపి, 55 పైసలతపటలో పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురించబడుతాయి.

బస్సుక్రింద పడి స్త్రీ మృతి

శ్రీ కాళహస్తి, జూన్ 4 : శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ఆర్. టి. సి. బస్సు పిచ్చాటూరుకు పోతుండగా రాయపేడు వాస్తవ్యురాలు నిడిగల్లు నాగమ్మ (60) రాగిగుంటలో తన భర్తతో బస్సు ఎక్కి వెళ్ళింది, రాయపేడులో దిగుతుండగా ప్రయాణీకులు ఎక్కువమంది వుండటం చూచి డ్రైవరు కొంతదూరం వైకిపోనిచ్చి ఆపాడు. కాని కాచుకుని వుండిన జనం వరుగెత్తుకుని రాగా బస్సు ఆమె దిగకముందే కదిలిందాడట. ఆ పరిస్థితులలో ఆమె వెనుక చక్రం క్రింద పడగా అద్భుతనే మరణించినది. బస్సులో 116 మంది ప్యాసెంజర్లు వున్నారు, కాని డ్రైవరు పోలీసు వారికి గాని, డిపో మేనేజరుకు గాని ఫిర్యాదు చేయ లేదట. మరుసటి రోజు విషయం తెలియగానే సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ కె. కృష్ణ జాలూకా సబ్ యిన్స్పెక్టరుతో నేరస్థలానికి వెళ్ళి విచారణ జరిపి, డ్రైవరును, కండక్టరును అరెస్టు చేశారు. సి. ఐ. కె. కృష్ణ దర్యాప్తు చేస్తున్నారు. (క)

విశాఖ బి.హెచ్.పి.వి.కి రు. 7కోట్లు లాభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4 : ఇక్కడి ప్రభుత్వరంగ సంస్థ "భారత్ హెవీ ప్లేట్సు అండ్ వెస్సెల్సు" వారికి 1985-86లో రూ. 7 కోట్లు లాభం వచ్చింది. 1985-86లో మొత్తం రూ. 91కోట్ల 34 లక్షలు విలువగల పరికరాల్ని ఉత్పత్తిచేశారు. 1984-85లో రూ. 72 కోట్ల 59 లక్షల విలువగల పరికరాలు మాత్రమే ఉత్పత్తి అయాయి. ఈ వివరాలు సంస్థ ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికాప్రకటనలో వివరించబడింది.

భారతదేశంలోని అనేక భారీ కర్మాగారాలకి కావలసిన పరికరాల్ని బి.హెచ్.పి.వి. ఇక్కడ నిర్మిస్తోంది, ఇందులో రమురు, సహజ వాయువుల కమిషన్ అనేక ఎరువుల కర్మాగారాలు, రమురు శుద్ధి కర్మాగారాలు, ఉక్కుకర్మాగారాలు, పెట్రో- కెమికల్, అల్యూమినా కర్మాగారాలు వున్నాయి.

గణపవరంలో ట్రాఫిక్ సమస్య

పశ్చిమ గోదావరిజిల్లా గణపవరం జంక్షన్‌లో ట్రాఫిక్ కంట్రోలులేక ప్రజా వీకం తీవ్ర యిబ్బందికి గురి అగుచున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వందలకొంది వాహనాలు దాదాపు 15 వేలమంది ప్రజలు ఈ జంక్షనుండా వెళుతున్నందున ట్రాఫిక్‌కు తరచు అటంకం కలుగుతోంది. దానివలన తరచూ చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరుగుచున్నవి. ఈ విషయం పోలీసులు దృష్టికి తీసుకొని వచ్చినప్పటికి సిబ్బంది తక్కువ వలన ట్రాఫిక్ అదుపు వీలు పడటం లేదని తెలిపారు.

ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకొని బస్సులను బస్‌స్టాండ్ నిమిత్తం కేటాయించిన స్థలంలో ఆపేటట్లు చూడాలని, అట్లాగే రిక్షాలకు, బండ్లకు వేరు వేరు స్థానాలు ఏర్పాటుచేసి మెయిన్ జంక్షనుసెంటరులో అన్ని వేళల పోలీసులు వుండాలని ట్రాఫిక్‌ను క్రమబద్ధం చెయ్యాలని సమితి అధ్యక్షులు శ్రీ ఏమిదాణ ఒక ప్రకటనలో ఆయా అధికార్లను కోరారు. (క)

అంగుళం నీడలేని పీలేరు సంత

ఇది జాతరా కాదు! ఎద్దుల విక్రయ కేంద్రమూ కాదు! ఇది చిత్తూరు జిల్లాలోని పీలేరు పట్టణ సంత దృశ్యం.

పీలేరు సంతలో దారకనిడిలేదన్నారు. కొద్దికాలానికి ముందు, ఎట్లనగా సంతలో వరుసక్రమముగా, కొబ్బరికాయలు, పప్పు క్రయశాలలు, సవధాన్యవిక్రయశాలలు, బెల్లం, ఉమోటో కూరగాయలు, చల్లని పానీయ విక్రయశాలలు, భాత్య కైలముడు, మత్స్యవిక్రయములు ఒక చేమిటి ప్రతి ఒక్కటి, అప్పటి సంత అన్ని హంగులతో తనకు తనే సాటిగా వెలిగినది.

కాని ఈనాడు,

విలుచుటకు చోటు లేదు, ఎర్రటి ఎండలో ఎటు చూసినా ఒక అంగుళం నీడలేని ఎడారి. రైతులకు కూరగాయలు అమ్ముటకు వసతి లేదు, ప్రజలు కొనుటకు వసతిలేదు, దూరదూరముల నుండి వచ్చుచున్న వ్యాపారస్తులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

కూరగాయలు, తమలపాకులు, అరటి పండ్లు కొద్దిగంటలలో రంగులుమారి ఎందుకూ పనికి రాకుండా వ్యాపారస్తులకు నష్టము వాటిల్లుచున్నది. ఈ సంతకు ప్రహరీగోడ నిర్మాణములేదు, ఒక దారంటూ లేదు. అన్ని వైపుల నుండి రైతులు వ్యాపారులు ప్రవేశించుట వలన దుమ్ము వసూలు చాలా కష్టంగా తయారయింది.

దీనికి కారణం, ముందు సంత జరిగే చోటులో ఇప్పుడు సంతలేదు. చోటు మారినది, పాత జాగాలో ఆర్.టి.సి. బస్‌స్టాండ్ వచ్చింది.

గ్రామ పంచాయితీవారు, సంబంధిత అధికారులు, సంతలో ప్రజలకు, వ్యాపారులకు కలుగుచున్న ఇబ్బందులను గుర్తించి, వరుస క్రమములుగా పెద్ద నిర్మాణం, చెట్లునాటడం, సంతకు ప్రహరీ గోడ నిర్మాణం లేదా, బండలు నాటడం వంటి పనులు చేపట్టి, తిరిగి పీలేరు సంతకు వున్న గొప్పతనాన్ని కలుగజేయాలని సంతకు హాజరౌతున్న రైతులు వ్యాపారులు కోరుచున్నారు. (క)

(1) భవానీ పురంలోని దర్గా వరీవ.

(2) కొండవల్లి విల్లా ప్రక్కన వున్న హజరత్ గాలిబ్ సమాధి.

భగవత్ సేవకులు గాలిబ్ షహీద్‌బాబా

ప్రపంచంలోనే ఆధ్యాత్మికపుణ్యభూమి మన భారత దేశం. మతాతీతమైన ఆధ్యాత్మిక ఔన్నత్యం మన భారతీయ ప్రజా హృదయాల్లో జీర్ణించుకుపోయి ఉన్నది. అందుచేతనే అన్ని అధారాలకూ అధ్యాత్మికతా అలవాలమై అలరారుతున్నది.

క్రీస్తుశకం 11వ శతాబ్దంలో (హిజిరా 500 సం॥ ప్రాంతం) ఇస్లాం దైవసం. దేశ హద్దులుగా మదీనా నుండి బయలు దేరిన భగవత్ సేవకులు చాలామంది విదేశాలకు చేరగా, మన దేశానికి చేరిన వాడు నలుమూలలా వారికి అనువైన మార్గాల ద్వారా దైవ సందేశాన్ని, భగవంతుని ఔన్నత్యాన్ని చాటి చెప్పి తగిన విదర్శనములు చూపి, అనేక మందిని భగవత్భక్తి ప్రపత్తులను చేశాడు.

అలాంటి దైవ సందేశ హద్దులు కుటుంబం, తల్లి, ఏడుగురు కుమారులతో ఎన్నో కష్టాలుపడి భారతదేశానికి చేరారు వీరంతా హజరత్ మహమ్మద్ ప్రవక్త గారి కుమార్తె బీబీఫాతిమా వారి సంతతికి చెందినవారు మొదలుగా వారు హైదరాబాద్ (దక్కన్)కు దగ్గరి ఉన్న రాజ్ కొండ విల్లాను పరిపాలించే దైవదూత కుడైన ఏలిక గర్వాన్ని అణచి, భగవంతుని అస్థిత్వాన్ని ఒప్పించి, తమ తల్లి గారిని అక్కడే ఉంచి, సోదరులు ఏడుగురూ తలా ఒక దారిని బయలుదేరినారు. అందులో అతిరివాడైన "గాలిబ్" కొండవల్లి వైపుగా పయనించాడు.

ఆరోజుల్లో కొండవల్లి దుర్గాన్ని జగపతి, భూపతి అనే సోదరులు రాజ్యం చేస్తున్నారు. మూర్ఖులైన ఆ సోదరులు పాలకుడే పరమాత్ముడనియు, వేరే దేవుని పూజించ రాదనియు, ప్రజలందరూ తమనే సేవించి పూజించాలని శాసనం చేసి నిరంకుశంగా పరిపాలిస్తున్నారు.

ఎలాగైనా వారి దౌష్ట్యాన్ని మాన్పి, భగవంతుని ఎరిగించి సన్మార్గులను చేయాలని హజరత్ గాలిబ్ గారు చేసిన ప్రయత్నం చివరికి యుద్ధానికి దారి తీసింది తన వెంటఉన్న కొంది మంది అనుచరులతోనే భగవంతునిపై భారం వేసి అపార సైన్య సంపదలు గల జగపతి. భూపతి సోదరులతో యుద్ధానికి తలపడ్డారు. ఆ యుద్ధంలో వేలమంది సైన్యంతో పాటు జగపతి సంహరింపబడ్డాడు. ఈ సంగతి తెలిసిన భూపతి దర్మయుద్ధం వల్ల ప్రయోజనం లేదని రహస్యంగా, వెనుకపాటున వచ్చి శ్రీ గాలిబ్ గారి శిరస్సును ఖండించాడు. దైవ హితులైన శ్రీ గాలిబ్ ఖండింపబడిన తమ శిరస్సును చేతితో పైకొని పైపంచెలో కట్టి భువానికి తగిలించుకొని మహోద్ధృతంగా శత్రుసంహారం చేస్తూ చివరకు భూపతిని కూడా సంహరించి, మిగిలిన శత్రువులను కృష్ణానదీతీరంవెంట తరుముతూ, సంహరిస్తూ, చివరకు భవానీపురం ప్రాంతం (ఇపుడు శ్రీవారి దర్గా ఉన్న ప్రదేశం)చేరాడు ఆ దారినే వంకన ఏల్లి, నెత్తిన దల్లముంతలుగల పరికతో వస్తున్న ఒక యాదవ వనిత శ్రీ గాలిబ్‌గారి శీకరరూపం, శత్రు సంహారం, పారే రక్త ప్రవాహంచూచి "ఒరేరే, తలకాయలేకుండానే ఇంత ప్రళయం చేస్తున్నావు నిజంగా తల కూడా వుంటే ఈ ప్రపంచం నీ చేతిలో ఎంత ?" అని ఆశ్చర్యంగా అన్నది. అంతే ఆమె ఉన్నపళంగా శిలాస్వరూపంగా మారిపోయింది. (పటీవంగా ఉన్నట్లున్న ఆ శిలారూపం తరవాత అంగ్లేయులకు దక్కి- ఇపుడు బ్రిటిషుమ్యూజియంలో భద్రంగా ఉన్నది) వెంటనే శ్రీ గాలిబ్ వీడని దేహం గుట్టంపై నుండి నేలకొరిగింది

ఆ గ్రామంలో నివశిస్తున్న రామశాస్త్రి, కృష్ణశాస్త్రి అనే బ్రాహ్మణ సోదరులకు శ్రీ బాదాబాబు స్వప్నంలో కనిపించి, తన వృత్తాంతాన్ని తెలియజేసి, తన దేహాన్ని అక్కడే సమాధిచేసి సేవించుకోవలసిందిగా తెలియజేశారు. ఈలోగా తన కుమారుని వీరమరణవార్త తెలిసిన వారి తల్లి హుటాహుటిని భవానీపురం చేరి కుమారుని దేహం మాత్రం భవానీపురంలోనే సమాధి చేయించి, శిరస్సు ఎక్కడైతే సంహరింపబడిందో (కొండవల్లి విల్లా) అక్కడే దానిని సమాధి చేయించి తిరిగి రాజ్‌కొండ వెళ్ళారు, స్వప్నంలో శ్రీవారినిగాంచిన బ్రాహ్మణ సోదరులు వారి సమాధిని సేవిస్తూ, ఇస్లాం స్వీకరించి, రహిమాన్, రహీంలుగా మారి శ్రీవారి సేవకు అంకితమైనారు. ఇవ్వుడు దర్గా ఉన్న గ్రామంలో నివశించే కుటుంబాలన్నీ వారి సంతతికి చెందినవారే. అప్పటినుండి శ్రీ బాదా వారిని హజరత్ గాలిబ్ షహీద్‌బాదా అని పిలుస్తూ వంశపారంపర్యంగా సేవించుకుంటున్నారు.

హజరత్ గాలిబ్ షహీద్ బాదా వారు సమాధిచెంది దాదాపు 900 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ అనేకమంది రోగులకు, దీనులకు, దుష్టగ్రహ పీడితులకూ స్వస్థతకలిగించి, వారిమహత్తును, దేవుని అనుగ్రహాన్ని తెలుగ జేస్తున్నారు.

ప్రతి సంవత్సరం శ్రీ గాలిబ్ షహీద్ బాదా వారి పిడ్డలనబడే భక్తబృందం అంతా కలిసే రోజు ఒకటి ఉన్నది. అది రంజాన్ నెలలో 27వ రోజు. ఆ రోజు శ్రీ బాదావారి శ్రీ గంధమహోత్సవం, (ఉరుసు) అది ఈ సంవత్సరం జూన్ నెల 5వ తేదీ రాత్రి జరుగుతుంది. ఈ దివ్యక్షేత్రానికి నిత్యసేవకుడు శ్రీమౌజాన్ బాసీ. దర్గా కార్యనిర్వహణాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కరీం, వక్ఫ్‌బోర్డువారి సౌజన్య సహకారాలతో హజరత్ గాలిబ్ షహీద్ బాదావారి దర్గాషరీఫ్‌ను అభివృద్ధి చేస్తున్నారు.

క్రొవ్విడి సీతారాం.



ఆంధ్ర పత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వధువు/వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వధువు/వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చేసమాచారము వాస్తవమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక దాక్షు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది.
* ఈ కార్యక్రమ కులమత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
* అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
* ప్రకటనకు ఏదైన అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా అవుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
* ఇతర విధములైన ఉత్తర ప్రత్యుత్తర ములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.
* సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడవు.
* కళ్యాణ వేదిక ట్రస్టు ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫొటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ తేదీన ప్రకటన పడినది తెలియజేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను.

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

.....పిన్‌కోడ్.....

స్థానిక ఆంధ్రపత్రిక
ఏజెంటు సంతకం.....

సహకార చక్కెర ఫాక్టరీలు రైతులకు అప్పగింత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 4:

రాష్ట్రంలోని 18 సహకార చక్కెర కర్మాగారాల పరిపాలనా బాధ్యతలను రైతులకే అప్పగించాలని తన అధ్యక్షతన ఏర్పాటైన సంఘం సిఫార్సు చేస్తూ ముఖ్యమంత్రికి ఒక నివేదికను సమర్పించినట్లు చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్. వరూక్ వెల్లడించాడు.

సహకార చక్కెర కర్మాగారాలలో ఇక ప్రభుత్వ జోక్యం ఉండదనీ, కర్మాగారాల నిర్వహణ బాధ్యతలను రైతులకే అప్పగించడం జరుగుతుందనీ, అయా కర్మాగారాల లాభనష్టాలను బట్టి అయా కర్మాగారాల యాజమాన్యాలే వెచ్చకు ధరను నిర్ణయించు కొంటాయని మంత్రి తెలిపాడు.

తన అధ్యక్షతన గల ఈ సంఘంలో సర్వశ్రీ డి. రామకృష్ణయ్య, యు. వెంకటేశ్వర్లు, నారాయణన్న, కనక ప్రసాదరావు, పి.టి. మనోహరరావు సభ్యులనీ, నివేదికను గత నెల 24న ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావు ఆందజేశామని శ్రీ వరూక్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు.

రాష్ట్రంలో మొత్తం 32 చక్కెర కర్మాగారాలు ఉన్నాయనీ, వీటికి 80 లక్షల టన్నుల చెరకును గానుగ ఆడే శక్తి ఉన్నదని ఆయన చెప్పాడు. గత సంవత్సరం రాష్ట్రంలో 42 లక్షల టన్నుల చెరకు గానుగ ఆడగా. 1986-87 సంవత్సరంలో అది 60 లక్షల టన్నులకు పెరగగలదని భావిస్తున్నట్లు మంత్రి తెలిపాడు.

గతసంవత్సరం నంద్యాల, కడప, పాలకొల్లు, కాండవ సహకార చక్కెర కర్మాగారాలు నాయ లా నష్టాయనీ ఈఏడాది నంద్యాల, కడప కర్మాగారాలే లాభాలు ఆర్జించగలవనుకొంటున్నామని మంత్రి తెలిపాడు.

తన అధ్యక్షతన గల ఈ సంఘంలో సర్వశ్రీ డి. రామకృష్ణయ్య, యు. వెంకటేశ్వర్లు, నారాయణన్న, కనక ఆయన అన్నాడు.

నంద్యాల చక్కెర కర్మాగారంలో చెరకు కొనుగోలులో జరిగిన అక్రమాల నివారణకు ప్రభుత్వం కానున సభ్యులతో గూడిన పని సంఘాన్ని శ్రీ కృష్ణమనేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు శ్రీ వరూక్ ప్రకటించాడు.

చల్లపల్లి ఫాక్టరీ స్వాధీనం ప్రసక్తే లేదు

చల్లపల్లి చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ప్రసక్తే లేదని మంత్రి వరూక్ ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. మరి రైతుల పరిస్థితి ఏమిటని ఒక విలేకరి అడగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నప్పుడే రైతుల పరిస్థితి మారాలని ఆయన అన్నాడు. రైతుల ప్రయోజనం కోసం ఆ ప్రాంతంలో ప్రభుత్వం మరో కొత్త కర్మాగారాన్ని ఏర్పాటు చేయవచ్చు కదా అని అడగ్గా, కేంద్ర నిబంధనల ప్రకారం ఒక కర్మాగారానికి 25 కి. మీటర్ల పరిధిలో మరో కర్మాగారం ఏర్పాటు చేయకూడదన్నారు.

అక్కడి చెరకు రైతుల సంక్షేమం పట్ల చల్లపల్లి చక్కెర కర్మాగార యాజమాన్యానికి ఎటువంటి ఆలోచనా లేదనీ, కేంద్ర ప్రభుత్వంలో గల శాఖలవద్ద, పరిశ్రమల సంస్థను గూడా ఈ కర్మాగార యాజమాన్యం ఈ కర్మాగారాన్ని తరిగి తెరిచేందుకు సంప్రదించినట్లు లేదని ఆయనఅన్నాడు.

దక్షిణాది రాష్ట్రాల కోసం చక్కెర సాంకేతిక పరిశోధన సంస్థను బిత్తూడు జిల్లాలో ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందనీ, కేంద్రం ఇంకా ఎటువంటి నిర్ణయం చేయలేదని మంత్రి చెబుతూ, ఐతాలా ఈ సంస్థను కోయంబత్తూరులో ఏర్పాటు చేస్తారేమోనన అన్నారు.

మెహిందీలను, మసాజ్ సెంటర్లను తలదన్నిన...

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 4:

నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు విన రీతంగా దాడులు జరపడంవల్ల మూత పడిన మర్దనశాలలు, కొందరువ్యక్తుల సహకారంతో "మదనకేళి గృహాలు"గా మారి మరాన బాబులకు విత్తలవిడిగా సుఖాలను అందిస్తున్నాయి.

అశోక్‌నగర్, బంజరాహిల్స్, జూబ్లీ హిల్స్, సికిందరాబాద్, బర్కత్‌పురా, నారాయణగూడ, మసాజ్ ట్యాంకు ప్రాంతాలలోని అదునాతన భవనాలలో పేరు మోసిన "బ్రోకర్లు" మదనకేళి గృహాలను నిర్వహిస్తున్నారు.

ఇదివరకు జంటనగరాలలోని ఏడు మసాజ్ సెంటర్‌లలో జరిపిన కొందరు మహిళలతో ఈ బ్రోకర్లు ఘనంగా వ్యభిచారం చేయిస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.

మొన్నటికి మొన్న—అశోక్‌నగర్ ప్రాంతంలోని ఒక అదునాతన భవనంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి జరిపి పార్వతి, జ్యోతి, లంబాడీదేవి, రాజీ అనే నలుగురు యువకులను అరెస్టుచేశారు. ఈ యువకులంతా ఇంతకు ముందు వివిధ మసాజ్ సెంటర్‌లలో మర్దనలు చేసే వారట. మల్లారెడ్డి అనే వ్యక్తి దీనిని నిర్వహిస్తున్నాడనీ, గంటకు సుఖం కోసం వచ్చే "లక్ష్మీపుత్రుల" నుండి అయిదు వందల నుంచి వెయ్యిరూపాయలదాకా వసూలుచేసేవాడని పోలీసులుచెప్పారు.

ఇదే విధంగా జూబ్లీ హిల్స్ ప్రాంతంలో రిదాస్ అనే వ్యక్తి ఏలీ మెనా, సుజాత అనే అమ్మాయిలతో నేరగాళ్లందరి దృష్టిని ముగ్గులు అమ్మాయిలతో వ్యభిచార గృహాలను నడుపుతున్నాడుట. గత నెలలో పోలీసులు వీరిని అరెస్టు చేశారు. ఆ సమయంలో పోలీసులు వారిని ప్రశ్నించి నప్పుడు ఇదివరకు కామ మసాజ్ సెంటర్‌లో పనిచేసేవాళ్ళమనీ, నిత్యం తరం లేని వర్తిస్తులుల్లోనే ఇలాటి పరిస్థితికి దిగాల్సి వచ్చిందని జవాబు చెప్పారట.

గత జనవరి నెల నుంచి మే నెలా ఖరు వరకు మసాజ్ సెంటర్లపై, మదన శాలి గృహాలపై పోలీసులు దాడి జరిపి 91 మంది మహిళలను అరెస్టు చేశారు.

మసాజ్ సెంటర్లలో పని చేసిన సుమిత్ర, లక్ష్మి, లలిత, టి.కె, కళ, శాంతి, సుజాత, పద్మ, కళావతి, పరశ, శారద, రాణి, వాణి, అప్పర్ బేగం, అత, సమీనా బేగం, ఆశా, గీత, అనిత, శశి, సుజాత, కవిత, మంజూల అ జీవితాలను పరిశీలిస్తే కొందరు మధ్యతరగతి కుటుంబాలకు, మరి కొందరు సంపన్న కుటుంబాలకు, ఇంకొందరు విలాసాలకు అలవాటు పడిన కుటుంబాలకు చెందిన వారుగా కనబడతారు. వీరంతా ముప్పయ్యేళ్ళ వయసు లోపువారే!
